జాతీయ తెలుగు దినపత్రిక
NIZAMABAD EDITION
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

నిజామాబాద్ మంగళవారం 19 మే 2026 సంపుటి : 16 సంచిక : 92 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558
విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# కామారెడ్డిలో భారీ చోరీ కేసు
# ఛేదించిన పోలీసులు

అంతర్రాష్ట్ర హిస్టరీ షీటర్ అరెస్ట్ ఒ రిమండ్ కు తరలింపు!

రూ. 42.50 లక్షల విలువైన సొత్తు రికవరీ

145 గ్రాముల బంగారం, 5.700 కిలోల వెండి వస్తువులు స్వాధీనం

తెలుగు రాష్ట్రాల్లో 32 కేసుల్లో నిందితుడైన ఠాకూర్ జగన్ సింగ్ అరెస్ట్

దొంగతనం చేస్తే కామారెడ్డి పోలీసులకు దొరకాల్సిందే" రూ. 42.50 లక్షల భారీ చోరీ కేసును ఛేదన!

జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర




3

# స్సర్వే నెంబర్ 809 ఎవరిది?

బీబీపేట మండలంకు చెందిన శివ్వోల్ల గుట్ట మల్లేశం ం/శీ నరసయ్య ఆదివారం రోజున స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో కుటుంబ సభ్యులతో కలిసి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి గ్రామంలో కొంతమంది వ్యక్తులు తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇంటికి వచ్చిన పంటను కోసుకొని తీసుకెళ్లారని ఆరోపిస్తూ వాస్తవాలను తెలియజేశారు. వివరాల్లోకి వెళితే బాధితుడు గుట్ట మల్లేశం తమకు చెందిన వ్యవసాయ భూమి సర్వే నంబర్ 809 ఒక ఎకరా 6గుంటల భూమిని సాగు చేస్తూ పంటను పండిస్తూగత 35 సం. నుండి తమ జీవనం గడుపుతున్నానని తెలియజేశారు. ఇట్టి భూమిని తన తండ్రి అయిన గుట్ట నరసయ్య పనిహారం రామా చారి దగ్గర గత 35 సం. ల క్రితం కొనుగోలు చేసాడని తన తండ్రి ద్వారా తనకు సంక్రమించిందని ఇట్టి భూమి లో అప్పటి నుండి మేమే కబ్జా లో ఉన్నామని అప్పటి నుండి పంట ను పండించడం జరిగిందని ఆయన తెలియజేశారు.




# ఇందిరమ్మ ఇల్లు మంజూరు పేరుతో వేధింపుల ఆరోపణ




రాజంపేట పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించిన మహిళ

మండల కేంద్రంలో కలకలం

2

# 7 ఏళ్లల్లో ఎంపీగా జిల్లాకు నువ్వు తెచ్చిందేమీ లేదు గాడిది గుడ్డు



ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

జిల్లా కోసం కేంద్రం చేసిందేంటో చెప్పు.. అష్టకష్టాలు పడ్డ బీజేపీ అధికారంలోకి రాదు

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఒక కలే

కరీంనగర్ స్మార్ట్ సిటీ చేస్తే.. నిజామాబాద్ సంగతేంటి

రాష్ట్రంలో బీజేపీ కి ఆదరణ లేదు .. ఎంపీ అరవింద్ చిల్లర మాటలు మానుకో

బండి సంజయ్ పదవి ఊడితే దాన్ని పొందటానికే ఎంపీ అరవింద్ పాకులాట

నామమాత్రంగా పసుపు బోర్డు తెచ్చి..చేసిందేమీ లేదు

5

# రాజంపేట్ మండల మహిళా సమాఖ్యలో అవగాహన కార్యక్రమం

### మానసిక ఆరోగ్యం, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై చైతన్యం

**కామారెడ్డి రూరల్ మే 18 ప్రజా** సంక్షేమ రాజంపేట్ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఇన్స్పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐ.ఎస్.ఆర్.డి) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యం, సామాజిక మాధ్యమాల దుష్ప్రభావాలు, మాదకద్రవ్యాల వినియోగం, వ్యక్తి వికాసం వంటి ముఖ్య అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు, గ్రామ సంఘాల ప్రతినిధులు, యువతకు ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో పెరుగుతున్న సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి అమృత రాజేందర్ మాట్లాడుతూ కుటుంబంలో మానసిక ప్రశాంతత లేకపోతే దాని ప్రభావం నేరుగా పిల్లల భవిష్యత్తుపై పడుతుందని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం ప్రమాదకర స్థాయికి చేరుకుంటోందని, ఇది కుటుంబ వ్యవస్థలను దెబ్బతీసే ప్రధాన కారణంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.




తల్లిదండ్రులు పిల్లలపై నిరంతరం పర్యవేక్షణ ఉంచడంతో పాటు వారి భావోద్వేగాలను అర్థం చేసుకొని స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని సూచించారు. మానసిక ఆరోగ్యం ప్రతి వ్యక్తి జీవితంలో అత్యంత కీలకమైందని, శారీరక ఆరోగ్యం ఎంత ముఖ్యమో మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల మధ్య ప్రేమ, పరస్పర గౌరవం, ఆప్యాయతతో కూడిన వాతావరణం ఉంటే పిల్లలు ఆత్మవిశ్వాసంతో ఎదుగుతారని వివరించారు. ఒత్తిడి, ఆందోళన, భయం వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వాటిని కుటుంబ సభ్యులతో పంచుకోవాలని, అవసరమైతే నిపుణుల సలహాలు తీసుకోవడం ద్వారా మానసిక ప్రశాంతతను కాపాడుకోవచ్చని సూచించారు. యువత ముఖ్యంగా సామాజిక మాధ్యమాల ప్రభావానికి లోనుకాకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా వినియోగాన్ని పరిమితంగా ఉంచి విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాజారెడ్డి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి, కార్యదర్శి లత, కోశాధికారి లావణ్య, గ్రామ సంఘాల అధ్యక్షులు, మహిళా సభ్యులు మరియు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం మహిళలు వివిధ అంశాలపై సందేహాలను వ్యక్తం చేయగా నిర్వాహకులు సమాధానాలు ఇచ్చి అవగాహన కల్పించారు.

# చిన్న మల్లారెడ్డి గ్రామంలో అనుమాల సురేఖకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ

### బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్న నాయకులు

**కామారెడ్డి రూరల్ మే 18 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలంలోని చిన్న మల్లారెడ్డి గ్రామానికి చెందిన అనుమాల సురేఖకు తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన రూ.47,500 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ను గ్రామ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు ఘనంగా అందజేశారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సహాయం ఎంతో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి రాజా గౌడ్ మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలబడటం ఎంతో అభినందనీయమని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా



ఇప్పటికే అనేక మంది పేద కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సహాయం అందేలా కృషి చేస్తున్నామని అన్నారు. చిన్న మల్లారెడ్డి సర్పంచ్ బీమాయల లక్ష్మీరాజు మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ, ప్రతి అర్హుడికి ప్రయోజనం చేకూరేలా గ్రామ స్థాయిలో కృషి కొనసాగిస్తున్నామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో సీఎం రిలీఫ్ ఫండ్ పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ రామా గౌడ్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను గుర్తించి ప్రభుత్వం వెంటనే స్పందించడం సంతోషకరమని అన్నారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమ్మరి సిద్ధరాములు మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు పార్టీ నాయకులు ఎప్పుడూ ముందుంటారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ హనుమాన్ గంగయ్య, వార్డ్ మెంబర్లు పజిల్ శేఖర్, గోపాల్, ఆసం శ్రీను, సీనియర్ నాయకులు భక్తుల కిషన్, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం లబ్ధిదారురాలు ప్రభుత్వానికి మరియు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇల్లు మంజూరు పేరుతో వేధింపుల ఆరోపణ

### రాజంపేట పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించిన మహిళ
### మండల కేంద్రంలో కలకలం

**కామారెడ్డి రూరల్ మే 18 ప్రజా జ్యోతి** రాజంపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని చెప్పి ఓ మహిళను వేధింపులకు గురిచేశారనే ఆరోపణలు స్థానికంగా కలకలం రేపాయి. బాధిత మహిళ రాజంపేట పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది. బాధిత మహిళ తెలిపిన వివరాల ప్రకారం, గతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా తన ఇల్లు పూర్తిగా కూలిపోయిందని, అప్పటి నుంచి రెండేళ్లుగా అద్దె ఇంట్లోనే నివాసం ఉంటున్నట్లు పేర్కొంది. ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇల్లు కోసం స్థానిక నాయకులను ఆశ్రయించగా, ఓ కాంగ్రెస్ నాయకుడు అనుచితంగా ప్రవర్తిస్తూ తన కోరిక




నెరవేర్చితేనే ఇల్లు మంజూరు చేయిస్తానని ఒత్తిడి తెచ్చాడని ఆరోపించింది. తాను ఆ ప్రతిపాదనను నిరాకరించడంతో ఇప్పటికే జాబితాలో వచ్చిన తన పేరును తొలగించారని మహిళ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. తనకు న్యాయం చేయాలని, లేకపోతే ఆత్మహత్యే మార్గమవుతుందని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ ఘటనపై మహిళ కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారం బయటకు రావడంతో మండల కేంద్రంలో రాజకీయంగా కూడా చర్చ మొదలైంది. సంబంధిత నాయకుడి తీరుపై పలువురు విమర్శలు గుప్పిస్తుండగా, మహిళకు న్యాయం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా, తనపై వచ్చిన ఆరోపణలను సదరు కాంగ్రెస్ నాయకుడు ఖండించారు. మహిళకు ప్రభుత్వం ద్వారా అందాల్సిన సహాయం అందించామని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు ప్రక్రియలో కూడా సహకరించామని తెలిపారు. కొందరు వ్యక్తుల జోక్యంతోనే ఆమె పేరు జాబితా నుంచి తొలగించబడిందని పేర్కొన్నారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని, ఈ వ్యవహారంపై పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిజానిజాలు వెలికితీయాలని కోరారు. తనపై వచ్చిన ఆరోపణలు నిరాధారమని, తప్పు చేసినట్లు తేలితే ఎలాంటి చర్యలనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ఈ ఘటనపై పోలీసులు ఫిర్యాదు స్వీకరించి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

# శివాయిపల్లిలో సంచలన చోరీ

### రైతు ఇంట్లో భారీ దొంగతనం
### తాళాలు పగులగొట్టి బంగారం, వెండి ఆభరణాల అపహరణ
### క్లూస్ టీమ్, సీసీఎస్ పోలీసులతో ముమ్మర దర్యాప్తు
### నిందితుల కోసం ప్రత్యేక గాలింపు చర్యలు

**కామారెడ్డి రూరల్, మే 18 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి జిల్లా రాజంపేట మండలంలోని శివాయిపల్లి గ్రామంలో జరిగిన భారీ చోరీ ఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన రైతు పుట్టకోకుల నర్సింలు ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడి బంగారం, వెండి ఆభరణాలను అపహరించడంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. పగలు సమయంలోనే ఇంటికి తాళం వేసి పొలం పనులకు వెళ్లిన కుటుంబం తిరిగి ఇంటికి చేరుకునే సరికి తాళాలు పగులగొట్టబడిన దృశ్యం కనిపించడంతో ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు.బాధితుడు పుట్టకోకుల నర్సింలు, తండ్రి మృతి చెందిన హనుమయ్య, వయస్సు 56 సంవత్సరాలు, ముదిరాజ్ కులానికి చెందిన రైతు. కుటుంబ పోషణ కోసం వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఆయన, తేదీ 17-05-2026 న ఉదయం సుమారు 11:30 గంటలకు పొలం పనుల నిమిత్తం ఇంటికి తాళం వేసి వెళ్లారు. సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో ఇంటికి తిరిగి వచ్చి చూడగా ఇంటి



ప్రధాన తాళం ధ్వంసం చేయబడినట్లు గమనించారు. అనంతరం ఇంటిలోని బీరువా తాళాలు కూడా తెరవబడి ఉండటంతో అనుమానం వచ్చి పరిశీలించగా, బీరువాలో భద్రపరిచిన సుమారు 12 గ్రాముల బంగారు ఆభరణాలు, 9 తులాల వెండి ఆభరణాలు కనిపించలేదు. దీంతో బాధితుడు వెంటనే రాజంపేట పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం క్లూస్ టీమ్ మరియు సీసీఎస్ పోలీసులను పిలిపించి ఇంటి పరిసరాల్లో వేలిముద్రలు, అనుమానాస్పద ఆనవాళ్లు, ఇతర సాంకేతిక ఆధారాలను సేకరించారు. దొంగలు ముందస్తు ప్రణాళికతోనే ఈ చోరీకి పాల్పడి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లో వరుసగా చోటుచేసుకుంటున్న చోరీ ఘటనలు ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తున్నాయి. ముఖ్యంగా ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లే కుటుంబాలనే లక్ష్యంగా చేసుకుని దొంగలు రెచ్చిపోతున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో గ్రామస్తులు పోలీసు పహారా మరింత పెంచాలని, రాత్రి వేళల్లో ప్రత్యేక గస్తీ నిర్వహించాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ, "గ్రామాల్లోకి కొత్తగా వచ్చే వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలి. అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. ప్రజల సహకారంతోనే ఇలాంటి ఘటనలను అరికట్టగలం" అని సూచించారు.

దొంగతనానికి పాల్పడిన వ్యక్తుల గురించి ఎవరికైనా సమాచారం తెలిసిన యెడల రాజంపేట ఎస్ఐ మహేష్ గారి మొబైల్ నెంబర్ 8712686158 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## కుటుంబాల్లో తీరని విషాదం మిగిల్చిన రోడ్డు ప్రమాదం

### హైవేపై ట్రక్కు ఢీకొని ఇద్దరు దుర్మరణం
### అతివేగమే ప్రమాదానికి కారణమా..?

**నిజాంసాగర్, ప్రజాజ్యోతి, మే 18:** నిజాంసాగర్ మండలం వెల్గనూరు శివారులోని జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. హైదరాబాద్‌లో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న లకావత్ రామ్, జరప్ల సూర్య మొగులన్‌పల్లిలోని తమ బంధువుల ఇంట్లో జరిగిన ఫంక్షన్‌కు హాజరై బైక్‌పై తిరిగి వెళ్తుండగా ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మామిడికాయల లోడ్‌తో వెళ్తున్న టాటా ట్రక్కు అతివేగంగా వచ్చి వీరు ప్రయాణిస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గాంధారి మండలం కొత్తాబాద్ తండాకు చెందిన లకావత్ రామ్ (33) అక్కడికక్కడే మృతి చెందాడు. మరోవైపు తీవ్రంగా గాయపడిన బాన్సువాడ మండలం మొగలన్‌పల్లి తండాకు చెందిన జరప్ల సూర్య (34)ను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ప్రాణాలు విడిచాడు.ఈ ఘటనతో ఇద్దరు యువకులు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు.సమాచారం అందుకున్న నిజాంసాగర్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుడు లకావత్ రామ్ భార్య లకావత్ సోనియా ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు.



## వరదలపై ప్రజల్లో చైతన్యం కల్పించిన అధికారులు



**మహమ్మద్‌నగర్, ప్రజాజ్యోతి, మే 18** మహమ్మద్‌నగర్ మండలం బొగ్గు గుడిసె వద్ద వరదల సమయంలో ప్రజలు ఎలా అప్రమత్తంగా ఉండాలనే దానిపై అధికారులు మాక్ డ్రిల్ నిర్వహించారు. అకస్మాత్తుగా వరదలు సంభవించినప్పుడు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రక్షణ చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన విధానాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఇళ్లలోకి వరద నీరు చేరినప్పుడు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు, విద్యుత్ సరఫరా ఉన్న ప్రదేశాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. చిన్నపిల్లలు, వృద్ధులను ముందుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, వైద్య, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొని సహాయక చర్యలను ప్రదర్శించారు.

## విద్యార్థులను అభినందించిన కలెక్టర్



**కామారెడ్డి ప్రతినిధి మే 18. (ప్రజాజ్యోతి)** 2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కామారెడ్డి బీసీ బాలికల వసతి గృహ విద్యార్థినులు జె. నాగశ్రావణి, టీనా లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అభినందించి సన్మానించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 500, మార్కులకు గాను 482, మార్కులు సాధించిన విద్యార్థినులను కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, క్రమశిక్షణతో చదివి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకు సాగాలని తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బంజారా భవన్ లో 10వ తరగతి ఇంటర్మీడియట్ స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, రూ.10,000 నగదు బహుమతులు అందజేయడం జరిగిందని తెలిపారు. కామారెడ్డి జిల్లా నుండి మొత్తం 12 మంది విద్యార్థులు ఎంపిక కావడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేస్తూ, ఇది జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు.

## మన గూడు కాంగ్రెస్ - మన నీడ కాంగ్రెస్

**బీబీపేట్ ప్రజా జ్యోతి మే 18** బీబీపేట్ మండల కేంద్రంలో సోమవారం రోజున ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం ఉపసర్పంచ్ ప్రశాంత్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభం చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రజల నుండి భారీ స్థాయిలో స్పందన లభిస్తుంది ఇల్లు నిర్మించుకున్న పేద ప్రజల మనసులు సంతోషంతో ఉప్పొంగుతున్నాయని చెప్పడానికి నిదర్శనమే ఆ అమ్మ మాటల్లో మనకు కనిపిస్తున్న సంతోషం అని కొనియాడారు. ఈ సందర్భంగా



ఉపసర్పంచ్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూప్రతి ఒక్క లబ్ధిదారుడు ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ప్రభుత్వం అందిస్తున్న పథకాలన్నింటిలో భాగస్వాములు కావాలని కోరారు అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడమే తమ ధ్యేయమని ఈ సందర్భంగా కోరారు వచ్చే ఇందిరమ్మ ఇళ్ల రెండవ జాబితాకు అన్ని విధాల సిద్ధం చేస్తున్నామని ఇంకా అర్హులు ఎవరైనా ఉంటే తమకు తెలియజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చందుపట్ల ప్రశాంత్ సొసైటీ చైర్మెన్ ఇంద్రసేనారెడ్డి ఇందిరమ్మ కమిటీ అధ్యకులు సలీం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సుతారి రమేష్ భూమగౌడ్ పరుకల రవి ,మరియు మ్యాదరి స్వామి తదితరులు పాల్గొన్నారు

# కామారెడ్డిలో భారీ చోరీ కేసు ఛేదించిన పోలీసులు

అంతర్రాష్ట్ర హిస్టరీ షీటర్ అరెస్ట్ ఉ రిమాండ్ కు తరలింపు!
రూ. 42.50 లక్షల విలువైన సొత్తు రికవరీ
145 గ్రాముల బంగారం, 5.700 కిలోల వెండి వస్తువులు స్వాధీనం
తెలుగు రాష్ట్రాల్లో 32 కేసుల్లో నిందితుడైన ఠాకూర్ జగన్ సింగ్ అరెస్ట్
దొంగతనం చేస్తే కామారెడ్డి పోలీసులకు దొరకాల్సిందే" రూ. 42.50 లక్షల భారీ చోరీ కేసును ఛేదన!
జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర





**కామారెడ్డి ప్రతినిధి మే 18. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా పోలీసులు.. టెక్నాలజీని, వృత్తి నైపుణ్యాన్ని జోడించి రూ. 42.50 లక్షల భారీ చోరీ కేసును ఛేదించి తమ నిబద్ధతను చాటుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో 32 ఆస్తి నేరాలతో ప్రజలను బయాందోళనలకు గురిచేసిన అంతర్రాష్ట్ర మోస్ట్ వాంటెడ్ హిస్టరీ షీటర్ 'డీజే డానీ' అలియాస్ ఠాకూర్ జగన్ సింగ్ ఆటకట్టించి, రికార్డు స్థాయిలో 145 గ్రాముల బంగారం, 5.700 కిలోల వెండిని స్వాధీనం చేసుకున్నారు. నేర రహిత సమాజ స్థాపనలో పోలీసుల అప్రమత్తత ఎంత ముఖ్యమో.. ఇళ్ల భద్రత విషయంలో ప్రజలు కల్పించుకునే స్వీయ నిఘా, పోలీసులకు అందించే సహకారం అంతే కీలకమని ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, స్పష్టం చేశారు. ఫిర్యాదుదారుడు అడ్డగుల్ల బాలకృష్ణ (60), కామారెడ్డి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో ఉన్న శ్రీ సాయి రెసిడెన్సీ అపార్ట్మెంట్లో నివసిస్తున్నారు. 11-04-2026 తేదీన ఉదయం వైద్య పరీక్షల నిమిత్తం తన భార్యతో కలిసి హైదరాబాద్కు వెళ్లి, ఆలస్యమవడంతో రాత్రి అక్కడే బస చేశారు. మరుసటి రోజు ఉదయం అపార్ట్మెంట్ వాచ్మన్ ఫోన్ చేసి ఫ్లాట్ తాళం పగులగొట్టబడినట్లు తెలియజేయడంతో వెంటనే ఇంటికి చేరుకున్నారు. ఇంటిని పరిశీలించగా గదిలో వస్తువులన్నీ చిందరవందరగా ఉండి, అల్మారాలో భద్రపరిచిన 333 గ్రాముల బంగారు ఆభరణాలు, 10.290 కిలోల వెండి వస్తువులు, రూ.1,00,000 నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. ఈ మేరకు కామారెడ్డి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసును అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్న కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు, కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ పర్యవేక్షణలో కామారెడ్డి టౌన్ సీఐ నరహరి, సీసీఎస్ ఇన్స్పెక్టర్ రామన్, సీసీఎస్ ఎస్ఐ, టౌన్ ఎస్ఐలు మరియు సిబ్బందితో కలిసి నాలుగు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి విస్తృత స్థాయిలో దర్యాప్తు చేపట్టారు.
సంఘటనా స్థల పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరా ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానితుల కదలికలు, ప్రయాణ వివరాలు, సాంకేతిక ఆధారాలు, పాత నేరస్తుల వివరాలు మరియు ఇతర ఇంటెలిజెన్స్ సమాచారాన్ని విశ్లేషించిన పోలీసులు ఈ చోరీ కేసులో ఓ హిస్టరీ షీటర్ ప్రమేయం ఉన్నట్లు గుర్తించారు. దర్యాప్తు క్రమంలో నిందితుడు కామారెడ్డి, హైదరాబాద్, కరీంనగర్, గోవా, ముంబై, బెంగళూరు తదితర ప్రాంతాల్లో సంచరిస్తూ, తాళం వేసి ఉన్న ఇళ్లను ముందుగా రెక్కీ నిర్వహించి అదనుచూసి తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడుతున్నట్లు తేలింది. సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితుడు దొంగిలించిన బంగారు ఆభరణాలను విక్రయించేందుకు హైదరాబాద్ నుండి ముంబైకి ప్రైవేట్ బస్సులో వెళ్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు కామారెడ్డి టౌన్ పోలీసులు మరియు సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా చర్యలు చేపట్టి, జాతీయ రహదారిపై చాకచక్యంగా నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.
విచారణలో నిందితుడు తన పేరు ఠాకూర్ జగన్ సింగ్ ఏ దినేష్ సింగ్ ఏ డీజే డానీ ఏ దినేష్ రాజ్ పురోహిత్,(తండ్రి) బసంత్ సింగ్, వయస్సు 30 సం.లు, అశోక్ నగర్ కాలనీ, కరీంనగర్ నివాసి అని తెలిపాడు. విచారణలో నిందితుడు ప్రస్తుత కేసుతో పాటు పలు ఇంటి చోరీ కేసులకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. చోరీ చేసిన బంగారు ఆభరణాలను కరిగించి గుర్తు తెలియని వ్యక్తుల ద్వారా విక్రయించడం లేదా ఫైనాన్స్ సంస్థల్లో కుదువ పెట్టి డబ్బు పొందడం చేసేవాడని, ఆ డబ్బును గోవా వంటి ప్రాంతాలకు వెళ్లి జూదం, విలాసవంతమైన జీవనం మరియు ఇతర వ్యసనాలకు ఖర్చు చేసేవాడని వెల్లడించాడు. నిందితుడి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న ఆభరణాలు : స్వాధీనం చేసిన వస్తువుల్లో మొత్తం 5 కిలోల 700 గ్రాముల వెండి వస్తువులు మరియు 145 గ్రాముల (సుమారు 14 తులాలు 5 గ్రాములు) బంగారు ఆభరణాలు ఉన్నాయి. వెండి వస్తువుల్లో ప్లేట్లు, గ్లాసులు, దీపాలు, గిన్నెలు, పూజా సామగ్రి తదితరాలు ఉండగా, బంగారు ఆభరణాల్లో నెక్లెస్లు, చెవి దిద్దులు, గాజులు, గొలుసులు, ఉంగరాలు, హారాలు ఉన్నాయి. నిందితుడిని కామారెడ్డి, కాకినాడ, మేడిపల్లి పోలీస్ స్టేషన్ల దొంగతనం కేసులలో అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో హాజరుపరచడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

**నిందితుడి గత నేర చరిత్ర:**
దర్యాప్తులో నిందితుడు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన మొత్తం 32 ఆస్తి దొంగతనం కేసులల్లో ప్రమేయం ఉన్న హిస్టరీ షీటర్ అని తేలింది. ఇతనికి 11 మంది సహచర నేరస్తులతో సంబంధాలు ఉన్నట్లు కూడా పోలీసులు గుర్తించారు. గతంలో అనేకసార్లు అరెస్ట్ అయి జైలు శిక్ష అనుభవించినప్పటికి తిరిగి నేరాలకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైంది. నిందితుడిపై కరీంనగర్ జిల్లాలో 15 కేసులు, సైబరాబాద్ పరిధిలో 10 కేసులు, వరంగల్ జిల్లాలో 4 కేసులు, నిజామాబాద్ జిల్లాలో 1 కేసు, రామగుండం కమిషనరేట్ పరిధిలో 1 కేసు, సంగారెడ్డి జిల్లాలో 1 కేసు నమోదయ్యాయి. వీటిలో 23 రాత్రి దొంగతనం కేసులు, 6 సాధారణ దొంగతనం కేసులు, 2 గొలుసు లాక్కెళ్లిన కేసులు, 1 పగటి సమయంలో ఇంటి దొంగతనం కేసులు ఉన్నాయి.

**ప్రజలకు పోలీసుల సూచనలు:**
ఇళ్లను ఎక్కువకాలం తాళం వేసి వదిలి వెళ్తే సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలి.సీసీ కెమెరాలు, అలారం వ్యవస్థలు మరియు భద్రతా పరికరాలు ఏర్పాటు చేసుకోవాలి. అనుమానాస్పద వ్యక్తులు కాలనీల్లో సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. బంగారం, నగదు వంటి విలువైన వస్తువులను బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలి.
పొరుగువారితో సమన్వయం కలిగి పరస్పర పర్యవేక్షణ కొనసాగించాలి. ఇట్టి కేసును అత్యంత సమర్థవంతంగా, చాకచక్యంగా చేధించిన కామారెడ్డి సబ్డివిజన్ డీఎస్పీ మధుసూదన్, కామారెడ్డి టౌన్ ఎస్హెచ్ఓ నరహరి, సీసీఎస్ ఇన్స్పెక్టర్ రామన్, ఎస్ఐ నాగరాజు, సీసీఎస్ ఎస్ఐ ఉస్మాన్, ఐటీ కోర్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తో పాటు పోలీస్ సిబ్బంది రంగారావు, కమలాకర్, సంపత్, రాజు, గణపతి, రాజేందర్, రవి, శ్రీనివాస్, చేతన్, రాజ్ వీర్, లక్ష్మికాంత్ లను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, అభినందించారు.

# స్సర్వే నెంబర్ 809 ఎవరిది?

చేతికి వచ్చిన పంటను ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కోసిన వైనం
మానసిక హింసకు గురవుతున్న బాధితుడు




**బీబీపేట్ ప్రజా జ్యోతి మే 18** బీబీపేట మండలంకు చెందిన శివ్వోల్ల గుట్ట మల్లేశం ం/శీ నరసయ్య ఆదివారం రోజున స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో కుటుంబ సభ్యులతో కలిసి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి గ్రామంలో కొంతమంది వ్యక్తులు తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇంటికి వచ్చిన పంటను కోసుకొని తీసుకెళ్లారని ఆరోపిస్తూ వాస్తవాలను తెలియజేశారు. వివరాల్లోకి వెళితే బాధితుడు గుట్ట మల్లేశం తమకు చెందిన వ్యవసాయ భూమి సర్వే నంబర్ 809 ఒక ఎకరా 6గుంటల భూమిని సాగు చేస్తూ పంటను పండిస్తూగత 35 సం. నుండి తమ జీవనం గడుపుతున్నానని తెలియజేశారు. ఇట్టి భూమిని తన తండ్రి అయిన గుట్ట నరసయ్య పనిహారం రామా చారి దగ్గర గత 35 సం. ల క్రితం కొనుగోలు చేసాడని తన తండ్రి ద్వారా తనకు సంక్రమించిందని ఇట్టి భూమి లో అప్పటి నుండి మేమే కబ్జా లో ఉన్నామని అప్పటి నుండి పంట ను పండించడం జరిగిందని ఆయన తెలియజేశారు. అప్పట్లోనే రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని అప్పటినుండి ప్రభుత్వ స్కీం లైనా రైతుబంధు కుడా వర్తిస్తుందని మరియు ప్రభుత్వ బ్యాంకు నుండి రుణాలు కూడా పొందానని వివరించారు. కొంతమంది స్థానికులు మరియు దేవాలయ ఆలయ కమిటీ సభ్యులు ఇట్టి భూమి దేవాదాయ శాఖ ( వేణుగోపాల స్వామి ఆలయానికి) కు చెందిన భూమి అని ఆ భూమి తమకు వర్తించదని మానసిక వేదనకు గురించేస్తున్నారని ఆరోపించారు. అ మేరకు బాధితుడు మల్లేశం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పైగా ఎలాంటి సమాచారం నోటీసులు ఇవ్వకుండా తమ భూమిలోని చేతికి వచ్చిన వరి పొలంను కోసుకొని వచ్చి ధాన్యమును తీసుకువెళ్లారని ఆరోపించారు. గత 35 సంవత్సరాలుగా హక్కుదారుడైన నన్ను ఇబ్బంది పెడుతున్నారని పాత్రికేయుల ముందు తమ గోడును వినిపించారు. గత 35 సంవత్సరాల నుండి నిజంగా ఆలయానికి సంబంధించిన భూమి అయితే రిజిస్ట్రేషన్ ఎలా అవుతుందని ప్రభుత్వ స్కీమ్లు ఎలా చెందుతాయని బాధితుడు ప్రశ్నించాడు. ఇట్టి విషయంలో స్థానిక రెవెన్యూ అధికారులతో ప్రస్తావించగా ఎలాంటి సమాధానం రాలేదని బాధితుడు మల్లేశం పేర్కొన్నారు. పై విధంగా మానసిక క్షోబకు గురి చేసిన కారణంగా తమ కుటుంబ సభ్యులతో రోడ్డుపైకి రావాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తూ ఇట్టి భూ వివాదంపై స్థానిక నాయకులు, అధికారులు స్పందించి వెంటనే పరిష్కరించి సమస్యకు ముగింపు పలకాలని పత్రికా ముఖంగా మల్లేశం కోరారు. ఇది ఇలా ఉండగా ఈ భూ వివాద విషయంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో సమస్య పరిష్కార దిశలో సయోధ్య కుదిరించే ప్రయత్నంలో స్థానిక నాయకులు నిమగ్నమైనట్లు తెలుస్తోంది.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

రైతులకు అవగాహన కార్యక్రమం

**బీబీపేట్ ప్రజా జ్యోతి మే 18** బీబీపేట మండలంలోని యాడవరం గ్రామంలో సోమవారం రోజున ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతులకు ఆధునిక మరియు మేలైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించడంతో పాటు, రాబోయే వానాకాలం సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు వ్యవసాయ శాఖ సహకారంతో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని రైతు వేదికలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దీజీ= వ్యవసాయ కళాశాల, సిరిసిల్లకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఎ. వెంకట్రామ్, టీచింగ్ అసోసియేట్ డా. రాషద్ ఖాన్ ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యాలను రైతులకు వివరించారు. రాబోయే ఖరీఫ్ సీజన్లో రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించి తక్కువ యూరియా వినియోగంతో సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా పంట అవశేషాలను కాల్చివేయకుండా కలియదున్నడం ద్వారా నేల సారాన్ని పెంచుకోవడంతో పాటు నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడవచ్చని సూచించారు. అలాగే అవసరానికి మించి రసాయన ఎరువులు మరియు పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి, సమతుల్య ఎరువుల వినియోగం, పంట మార్పిడి పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం, సమగ్ర పురుగు నివారణ చర్యలు వంటి అంశాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. మార్కెట్లో అధిక డిమాండ్ ఉన్న వరి రకాల సాగు, ముఖ్యంగా సన్న రకాల వరి సాగు ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి జి. నరేంద్ర మాట్లాడుతూ వ్యవసాయ పరికరాలపై సబ్సిడీ లను వినియోగించుకోవాలని త్వరలో పచ్చిరొట్టె ఎరువులైన జీలుగ, జనుము అందుబాటులో ఉంచుతామని, జిప్సం 90 శాతం సబ్సిడీతో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరేంద్ర, వ్యవసాయ విస్తరణ అధికారి భూపాల్, సంతోష్ కుమార్, యాడారం గ్రామ సర్పంచ్ జి.సుధారాణి, ఉప సర్పంచ్ యస్. రాజు, సోసైటీ డైరెక్టర్ జి. కిషన్ రావు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు పి. సతీష్, ఎం. ఆనంద్ సాయి మరియు పలువురు రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## జాతీయ స్థాయిలో రాణించిన కబడ్డీ క్రీడాకారిణి బానోతు ఉషకు ఘన సన్మానం



**గాంధారి, మే 18 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెట్ సంగం విద్యార్థిని బానోతు ఉషను ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల్లో ఘనంగా సన్మానించారు. పదవ తరగతి పూర్తి చేసిన ఉష పలు మార్లు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచి, ఎస్‌జీఎఫ్ఐ జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించి విశేష ప్రతిభ చాటింది.క్రీడల్లో జాతీయ స్థాయిలో రాణించినందుకు ఆమెకు రూ.10 వేల నగదు బహుమతితో పాటు ప్రశంస పత్రం, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరచడం గర్వకారణమని కొనియాడారు. ఉష భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.

## ఆరు బయట నిద్రించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఇండ్ల బయట నిద్రించే ప్రజల నుంచి దొంగలకు ఊరట
పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది బయట నిద్రించే ప్రజలకు అవగాహన సదస్సు
అవగాహన కల్పించిన ఎస్సై పుష్పరాజ్




**సదాశివనగర్, మే 18 (ప్రజాజ్యోతి)** వేసవికాలం నేపథ్యంలో గ్రామాల్లో అనేక మంది ప్రజలు ఇళ్ల బయట నిద్రిస్తున్న పరిస్థితిని ఆసరాగా చేసుకొని కొంతమంది దొంగలు బంగారు ఆభరణాలు మెడలో వేసుకుని నిద్రిస్తుంటారు దొంగలు ఆసరాగా తీసుకుని ఆరు బయట పడుకున్నా ప్రజల నుండి దోపిడి జరిగేందుకు అనువుగా ఉంటుంది దొంగతనాలను అరికట్టేందుకు పోలీసు సిబ్బంది రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తూ వివిధ గ్రామాలలో గ్రామ సర్పంచ్‌లు మరియు గ్రామ యువకులతో కలిసి ప్రజలకు అవగాహన సదస్సు ఎస్సై పుష్పరాజ్. అవగాహన కల్పించడం జరిగింది. ఎస్సై మాట్లాడుతూ బయట నిద్రించే ప్రజలు మెడలో బంగారు గొలుసులు ధరించకుండా ఉండాలని, మొబైల్ ఫోన్లు మరియు విలువైన వస్తువులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని సూచించారు. అలాగే గొలుసులు ధరించి బయట నిద్రిస్తున్న వారిని ప్రత్యేకంగా హెచ్చరించి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజలు తమ భద్రత విషయంలో తగిన జాగ్రత్తలు పాటించి అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెట్రోలింగ్ పోలీస్ సిబ్బంది. అవగాహన కల్పించిన గ్రామాల సర్పంచులు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ను కలిసిన బ్యాంకు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు



**నిజామాబాద్ ప్రజాజ్యోతి మే 18** నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ను బ్యాంకు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సోమవారం కలిశారు. జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలోగల ఎంపీ కార్యాలయంలో ఆయనను కలిసి, తమ సమస్యలు, డిమాండ్లపై మెమోరాండం అందజేశారు. కేంద్ర ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ ఫోరమ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరసనల్లో భాగంగా ఎంపికి మెమొరాండం ఇవ్వడం జరిగింది. అనంతరం సమావేశంలో ఉద్యోగ భద్రత, పెన్షన్ హక్కులు, బ్యాంకుల ప్రైవేటీకరణ, సిబ్బంది కొరత, పెరుగుతున్న పనిభారం వంటి అంశాలపై ఎంపీతో సుదీర్ఘంగా చర్చించారు. నూతన పెన్షన్ విధానం (ఎన్‌పీఎస్) ఉద్యోగుల భవిష్యత్తును అనిశ్చితిలోకి నెడుతోందని పేర్కొంటూ పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని కోరారు. అలాగే ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ నిర్ణయాలను ఉపసంహరించుకుని ప్రజా రంగ బ్యాంకులను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రిటైర్డ్ ఉద్యోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు, ఆరోగ్య భద్రతా పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నిజామాబాద్ నగరంలోని ప్రగతి భవన్ ఎస్‌బీఐ బ్రాంచ్ ఎదుట నిరసన చేపట్టి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, గురునాథ్, శ్రీనివాస్, సునంద, ప్రమోద్, సుధాకర్, సుప్రీం, సతీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గర్గుల్ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది :**
**కాంగ్రెస్ నాయకులు**
**సర్పంచ్ చింతాల దివ్య**
**డి సి సి సెక్రెటరీ రవితేజ గౌడ్**



**కామారెడ్డి రూరల్, మే 18 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండలంలోని గర్గుల్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు ఘనంగా పంపిణీ చేశారు. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలు మరియు అత్యవసర పరిస్థితులను ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగకరంగా మారుతోందని నాయకులు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజా గౌడ్, గ్రామ సర్పంచ్ చింతల దివ్య, డీసీసీ సెక్రటరీ రవితేజ గౌడ్ హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు చేరేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజా గౌడ్ మాట్లాడుతూ, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఇప్పటికే అనేక మంది పేద కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను ప్రభుత్వం గుర్తించి వారికి తక్షణ సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా నాయకులు కృషి చేయాలని సూచించారు. గ్రామ సర్పంచ్ చింతల దివ్య మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ ప్రతి పేద కుటుంబానికి సహాయం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమమే తమ లక్ష్యమని అన్నారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు లింబద్రి మాట్లాడుతూ, గ్రామస్థులు సమస్యలు ఎదుర్కొన్నప్పుడు వారికి అండగా నిలబడటం ప్రజాప్రతినిధుల బాధ్యత అని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ఎన్నో కుటుంబాలకు సహాయపడుతోందన్నారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, ఆర్. నరసింహులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం గర్గుల్ గ్రామానికి చెందిన కట్లే బాలరాజుకు రూ.45 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. కార్యక్రమం ముగింపులో లబ్ధిదారులు ప్రభుత్వం మరియు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల వద్ద అఖిలపక్షం ,విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా ...




**రుద్రూర్, మే 18 (ప్రజా జ్యోతి):** రుద్రూర్ మండల కేంద్రంలోని అక్బర్ నగర్ వద్ద గల ప్రాంతీయ చెరుకు మరియు పరిశోధన స్థానం వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల వద్ద అఖిలపక్షం,విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు,విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. రుద్రూర్ మండల కేంద్రంలో అక్బర్ నగర్ లో గల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను జగిత్యాలలోని కళాశాలలో విలీనం చేయడానికి ప్రభుత్వం యూనివర్సిటీ అధికారులు నిర్ణయించారన్నారు. దానికి సంబంధించిన ప్రొసీడింగ్ ఆర్డర్స్ కూడా యూనివర్సిటీ అధికారులు సంబంధిత అధికారులకు పంపించడం జరిగిందన్నారు. ఈ విద్యా సంవత్సరం 2026-27 సంబంధించిన అడ్మిషన్లు ఇక అక్బర్ నగర్ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో జరగవని, జగిత్యాలలోని పోలాస కళాశాలలో విలీనం చేస్తున్నట్లు నిర్ణయించారు.దీనికి అఖిలపక్ష విద్యార్థి సంఘం నాయకులు పూర్తిగా వ్యతిరేకిస్తుంది. విద్యాభివృద్ధి చేస్తామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం నేడు ఉన్న కళాశాలలను మూసివేసి , విలీనం పేరుతో విద్యార్థులకు సాంకేతిక విద్య దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారు. అక్బర్ నగర్ లోని వ్యవసాయ పరిశోధన కేంద్రంలో కళాశాల నడపడానికి అన్ని సౌకర్యాలు ఉన్న ఇక్కడ విద్యార్థులు లేరనే నేపంతో కళాశాలను తరలించాలని చూస్తున్నారు. ఇక్కడ విద్యార్థులకు హాస్టల్ వసతి, సరిపడా తరగతి గదులు ప్రాక్టికల్ గా తెలుసుకోవడానికి వ్యవసాయ భూమి అన్ని రకాల శాస్త్రవేత్తలు అధ్యాపకులు అందుబాటులో ఉన్న కూడా ఇక్కడి నుంచి ఈ కళాశాల తలలించే క్రమంలో ఇదంతా జరుగుతున్నదని కొంత మంది అధికారులు కూడా దీనికి ప్రయత్నాలు చేస్తున్నారని మేము భావిస్తున్నాం.నిజామాబాద్ జిల్లా విద్యార్థులకు మోసం చేయడం అవుతుందని అన్నారు.ఇదే జరిగితే విద్యార్థులు అందరినీ ఏకం చేసి యూనివర్సిటీకి తాళం వేస్తాం అని హెచ్చరించారు. విద్యార్థుల అడ్మిషన్స్ ఏ విధంగా పెంచుకోవాలని చూడాలి తప్ప ఉన్న కళాశాల మూసివేయడం సరికాదని కళాశాలలో 20 మందికి విద్యార్థుల గాను 20 మంది విద్యార్థులు ఉన్నారు.ఎక్కడ కూడా విద్యార్థుల సంఖ్య తగ్గలేదు అయినా కూడా ఈ కళాశాలను తరలించే ప్రయత్నం చేస్తున్నారు. నిజామాబాద్ జిల్లాలో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల ఒకటే ఉన్నది.దీని దృష్టిలో ఉంచుకొని కళాశాలను ఈ విద్యా సంవత్సరం ఇక్కడి నుంచే కొనసాగించాలని,ఇచ్చిన ప్రొసీడింగ్ ను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు ఆర్.గౌతం కుమార్,అక్బర్ నగర్ గ్రామ సర్పంచ్ సీతారామరాజు, ఉప సర్పంచ్ హబీబ్ ఖాన్,జహీరాబాద్ దిశా కమిటీ సభ్యులు నడిపింటి నగేష్,పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్,మాజీ ఏఎంసీ చైర్మన్ బందెల సంజీవులు, మాజీ సర్పంచ్ రామ గౌడ్ అంబం గ్రామ సర్పంచ్ గంగాధర్,బీఎస్పీ మండల అధ్యక్షులు గౌతమ్ కాష్లే బిజెపి నాయకులు రాజు,చిన్న సాయిలు, బిఆర్ఎస్ నాయకులు ఎండి.మతిన్,మాజీ ఉప సర్పంచ్ నీరడి శంకర్,రజాక్,జాకీర్ , సురేష్,కృపారావు,అశోక్ గౌడ్, ఫిరోజ్ ఖాన్,లక్ష్మణ్,కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# కమ్మర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బోనగిరి భాస్కర్ నియామకం!




**?కమ్మర్‌పల్లి ( ప్రజాజ్యోతి )** మే - 18 : కమ్మర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఉప్లూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బోనగిరి భాస్కర్ నియమితులయ్యారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు నాగేష్ రెడ్డిల సమన్వయంతో పార్టీ అధిష్టానం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్ తో పాటు తాజా మాజీ అధ్యక్షుడు సుంకేట రవిని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ?ఈ సందర్భంగా మాజీ అధ్యక్షుడు సుంకేట రవి మాట్లాడుతూ, పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా ఎలాంటి ఒత్తిడులకు లొంగకుండా తనకు సహకరించి, పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేసిన ప్రతిఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకూ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షుడు బోనగిరి భాస్కర్ మాట్లాడుతూ, పార్టీ ఎంతో నమ్మకంతో తనకు కల్పించిన ఈ అవకాశాన్ని, బాధ్యతను వమ్ము చేయకుండా క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్ఠత కోసం కృషి చేస్తానని చెప్పారు. అధిష్టానం ఎలాంటి బాధ్యతలు అప్పజెప్పినా నాయకులను, కార్యకర్తలను అందరినీ కలుపుకుపోయి సమన్వయంతో ముందుకు సాగుతానని తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ గారికి, డీసీసీ అధ్యక్షుడు నాగేష్ రెడ్డి గారికి, మినరల్ డెవలప్మెంట్ చైర్మన్ ఈరవత్రి అనిల్ గారికి, యూనియన్ కోఆపరేటివ్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి గారికి మరియు బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ సునీల్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ?ఈ సన్మాన కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పాలేపు నర్సయ్య, వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న, ఉప్లూర్ గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్, పడిగేలా ప్రవీణ్, ఉప సర్పంచ్ తక్కురి ముత్యం, బైండ్ల శ్రీనివాస్, కమ్మరి నరేష్, తక్కురి రాజశేఖర్, చౌట్‌పల్లి సర్పంచ్ అభ్యర్థి అల్లాకొండ రాజేష్, నాగుల ప్రదీప్, సుంకరి విజయ్ అడ్వకేట్, బోనగిరి లక్ష్మణ్, నిమ్మ రాజేంద్రప్రసాద్, శైలేందర్, కుంట ఆనంద్, జగదీష్, శేఖర్, నరేష్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాయితీ రాజ్ ట్రిబ్యునల్ మెంబెర్ బాస వేణుగోపాల్ యాదవ్‌కు ఉప్లూర్ గ్రామంలో ఘన స్వాగతం



**?కమ్మర్ పల్లి ( ప్రజాజ్యోతి ) మే - 18 :** టీపీసీసీ అధికార ప్రతినిధి, కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామానికి చెందిన బాస వేణుగోపాల్ యాదవ్ గారు ఇటీవలే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ సభ్యునిగా నియమితులయ్యారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మొదటిసారి తన స్వగ్రామానికి చేరుకోవడంతో, గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ఎత్తున తరలివచ్చి అపూర్వ స్వాగతం పలికారు. ?గ్రామంలోని బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబెద్కర్ గారి విగ్రహం వద్ద నుండి ఈ భారీ స్వాగత ర్యాలీ ప్రారంభమైంది. ఈ సందర్భంగా వేణుగోపాల్ యాదవ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం అక్కడి నుంచి గ్రామ ప్రజలతో కలిసి బాల రాజేశ్వర స్వామి దేవాలయం వరకు భారీ ర్యాలీగా వెళ్లారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ?ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్ మాట్లాడుతూ, మన ఉప్లూర్ గ్రామ ముద్దుబిడ్డ ఒక పేద కుటుంబంలో జన్మించి, రాజకీయంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ పట్టుదలతో ముందుకు సాగారని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సన్నిహితుడిగా మంచి పేరు తెచ్చుకుని, ఈరోజు ప్రభుత్వ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబెర్‌గా నియమితుడవడం మన గ్రామానికి ఎంతో గర్వకారణమని అన్నారు. రానున్న రోజుల్లో ఆయన రాజకీయంగా ఇంకా ఎన్నో ఉన్నత పదవులు పొందాలని, గ్రామాభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ?అనంతరం ప్రభుత్వ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబెర్ బాస వేణుగోపాల్ యాదవ్ గారు మాట్లాడుతూ, తనకు ఇంత పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలకు, మహిళా సోదరీమణులకు, యువతకు, పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారు అప్పగించిన పదవీ బాధ్యతలను నిష్పక్షపాతంగా నిర్వహించి, రాష్ట్ర పంచాయతీ రాజ్ వ్యవస్థ పటిష్ఠతకు శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే తన సొంత గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యమై, గ్రామానికి కావలసిన ప్రత్యేక నిధులను మంజూరు చేయిస్తానని స్పష్టం చేశారు. ?ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తక్కురి శేఖర్, మండల ఉపాధ్యక్షుడు వన్నెల రాజేశ్వర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరేందర్, పార్టీ నాయకులు గంగరెడ్డి, తిరుపతి రెడ్డి, అడ్వకేట్ సుంకరి విజయ్, సాధుల్లా, రాకేష్, అనిల్, డాక్టర్ నరేష్, శ్రీనివాస్, సాధిక్, ఆంజనేయులు, సల్మాన్, క్రాంతి రెడ్డి, సాగర్, రమేష్, ఉబెద్,, సాగర్, అలాగే గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కోటగిరి గ్రామానికి చెందిన ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినికి పదవ తరగతిలో మండల టాపర్ విద్యార్థినికి సన్మానం.



**18, ప్రజా జ్యోతి** కోటగిరి మండల కేంద్రానికి చెందిన శ్రీ ప్రియ తండ్రి శివ కుమార్ ఎంబిబిఎస్ కోర్సులో టాపర్ గా రావడంతో ఆమెను పదవ తరగతి పరీక్ష లో కోటగిరి మండల టాపర్ గా యశశ్రీ హై స్కూల్ కు చెందిన హంతుల్లా హతిక్యు జబ్బర్ సింగ్ కోటగిరి గ్రామ సర్పంచ్ గారు, ఉప సర్పంచ్ బర్ల మధుకర్ , కార్యదర్శి మరియు వార్డ్ సభ్యులు గ్రామ పంచాయతీ లో వారికి శాలువాలు పూల మాలలు వేసి ఘనంగా సన్మానించి స్వీట్లు పంచిపెట్టారు. కోటగిరి మంచి పేరు ప్రతిష్ఠలు తేవాలని సర్పంచ్ వారికి తెలియ జేశారు.

## గోవుల అక్రమ రవాణా ను అరికట్టాలి విశ్వహిందూ పరిషత్...

**ప్రజా జ్యోతి బోధన్.మే 18 :** బోధన్ మండల విశ్వ హిందూ పరిషత్, భజరంగ్ దళ్ గోసేవ-గోరక్ష విభాగం ఆధ్వర్యంలో సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో విజయకుమారి, ఏసీపీ శ్రీనివాస్ లను మర్యాద పూర్వకంగా కలిశారు. రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా గోవుల అక్రమ రవాణాను అరికట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో గోవులను అక్రమంగా వధిస్తున్నారనే సమాచారం తమకు అందుతోందని నాయకులు తెలిపారు. హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎలాంటి చర్యలు జరిగినా సహించబోమన్నారు. గోవుల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోసేవ-గోరక్ష విభాగం నాయకులు, విశ్వ హిందూ పరిషత్, భజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్ద హనుమాన్ మందిరం నర్సిరోడ్ దగ్గర స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలి...



**ప్రజా జ్యోతి బోధన్ మే 18..** పట్టణంలోని మారుతి మందిరం వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని పలువురు సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి లో ఆర్డీఓ విజయకుమారి కి వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి మహారాష్ట్ర వైపు వందల సంఖ్యలో వాహనాలు అదే రోడ్డు గూండా వెళ్తాయని తెలిపారు. తరచూ ప్రమాదాలు జరుగుతూ ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయించి ప్రమాదాలను అరికట్టాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో రామారావు, గౌరీశంకర్, కాళిదాస్ చారి లు ఉన్నారు.

## ధూప్య తండా లో మన ఊరు మన భద్రత- మన బాధ్యత అవగాహన సదస్సు నిర్వహించిన ఎస్సై జె, రామకృష్ణలి



**సిరికొండ ( ప్రజా జ్యోతి )మే 18** సిరికొండ మండలం ధూప్య తండాలో పోలీసులు మన ఊరు మన భద్రత -మనబాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో యువకులు మద్యానికి మత్తు పదార్థాలకు బానిస కాకూడదని మరియు సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు అవగాహన సదస్సు నిర్వహించారు డ్రైవింగ్ చేసేవారు హెల్మెట్, సీటు బెల్టు తప్పనిసరిగా వినియోగించాలని మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని ఇవ్వద్దని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చందర్ నాయక్ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# 7 ఏళ్లల్లో ఎంపీగా జిల్లాకు నువ్వు తెచ్చిందేమీ లేదు గాడిద గుడ్డు



ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

జిల్లా కోసం కేంద్రం చేసిందేంటో చెప్పు

అష్టకష్టాలు పడ్డ బీజేపీ అధికారంలోకి రాదు

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఒక కలే

కరీంనగర్ స్మార్ట్ సిటీ చేస్తే.. నిజామాబాద్ సంగతేంటి

రాష్ట్రంలో బీజేపీ కి ఆదరణ లేదు

ఎంపీ అరవింద్ చిల్లర మాటలు మానుకో

బండి సంజయ్ పదవి ఊడితే దాన్ని పొందటానికే ఎంపీ అరవింద్ పాకులాట

నామమాత్రంగా పసుపు బోర్డు తెచ్చి..చేసిందేమీ లేదు

పసుపు బోర్డు చెక్క బోర్డుకే పరిమితమైంది

ఒక బీసీ బిడ్డకు పార్టీ అధ్యక్ష పదవిస్తే బీజేపీ ఓర్వలేకపోతుంది

బీజేపీ చరిత్రలో ఎప్పుడైనా నిజామాబాద్ కు అధ్యక్ష పదవులిచ్చారా..?

ఎంపీ వ్యాఖ్యల్లో పసలేదు

మున్సిపాలిటీ, సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ కి తగిన బుద్ధి చెప్పారు..

ఎంపీ అరవింద్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

**నిజామాబాద్ రూరల్ ప్రజాజ్యోతి మే 18** 7 ఏళ్ళు జామాబాద్ ఎంపీ గా, 12 ఏళ్ళ కేంద్ర బీజేపీ పాలనలో నిజామాబాద్ జిల్లాకు గాడిద గుడ్డు కూడా ఇవ్వలేదని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎంపీ అరవింద్ చిల్లర రాజకీయాలకు తెరలేపుతూ.. సీఎం రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకత్వం పై చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు సోమవారం మీడియాకు ఓ వీడియో సందేశం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ..నిజామాబాద్ జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దడానికి సీఎం సహా ఇక్కడి పార్టీ నాయకులంతా అహర్నిశలు శ్రమిస్తున్నారని.. అది పట్టనట్లు ఎంపీ అరవింద్ చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. జిల్లాకు రింగ్ రోడ్ అనేది ఎన్నికల హామీ కాదని .. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ముఖ్యమంత్రి జిల్లాకు వచ్చిన సందర్భంలో ఇక్కడి పార్టీ నాయకులు విన్నవిస్తే.. తప్పకుండా రింగ్ రోడ్ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఏది ఏమైనా త్వరలోనే జిల్లాకు రింగ్ రోడ్ రావడం ఖాయమన్నారు. కానీ దానిని వక్రీకరించి బీజేపీ దుష్ప్రచారం చేసే ప్రయత్నం చేస్తోందని... కానీ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తప్పకుండా తిప్పికొడతారన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడి వ్యవహారంలో ఎక్కడ ఆయన పదవి ఊడితే దానిని పొందే కుట్రలో భాగంగానే.. ఈరోజు ఎంపీ అరవింద్ ప్రధాని మోడీని ఇంప్రెస్ చేయడానికి.. సీఎం రేవంత్ రెడ్డి పై మాట్లాడుతున్నారని విమర్శించారు. కరీంనగర్ విస్తీర్ణంలో నిజామాబాద్ కంటే చిన్నదైనప్పటికీ స్మార్ట్ సిటీగా అయిందని మరి నిజామాబాద్ ఎందుకు కాలేదో ఎంపీ చెప్పాలని ప్రశ్నించారు. లక్కంపల్లి లో ేజ్జ (ప్రత్యేక ఆర్థిక మండలి) అంశంపై సమాధానం చెప్పాలన్నారు. 12 ఏళ్ళలో కేంద్రంలోని బిజెపి తెలంగాణ రాష్ట్రానికి అదేవిధంగా 7 ఏళ్లు ఎంపీ గా నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి నువ్వు చేసిందేమిటో చెప్పాలన్నారు. జిల్లాకు తెచ్చిన పసుపు బోర్డు ఇప్పటికీ సొంత భవనం నోచుకోలేదన్నారు. కనీసం పూర్తిస్థాయిలో కార్యవర్గం లేకుండా కేవలం పసుపు బోర్డు చెక్క బోర్డుకు మాత్రమే పరిమితమైందన్నారు. దీన్ని వల్ల రైతులకు పెద్దగా ప్రయోజనం ఏమీ లేదన్నారు. ఇవ్వాళ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఓ వైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధిని కాంక్షించి పరిపాలన సాగిస్తుంటే బీజేపీ నాయకులు ఓర్వలేకపోతున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ చరిత్రలో ఇప్పటి వరకు నిజామాబాద్ జిల్లాకు రెండు సార్లు (రెండు పర్యాయాలు డి శ్రీనివాస్) రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చిందని తెలిపిన ఎమ్మెల్యే.. మరి బీజేపీ చరిత్రలో ఎక్కడ ఇచ్చారో చెప్పాలన్నారు. ఒక బీసీ బిడ్డకు అధ్యక్ష పదవి ఇస్తే బీజేపీ ఓర్వలేకే అనుచిత వ్యాఖ్యలకు పాల్పడుతోందని విమర్శించారు.

బీజేపీ తెలంగాణలో అధికారంలోకి రావడం కలనే..!

ఇక బీజేపీ తెలంగాణలో అధికారంలోకి రావడం అది కలగానే మిగిలిపోతుందని .. బీజేపీకి రాష్ట్రంలో ఆదరణ లేదన్నారు. దానికి నిదర్శనమే ఇటీవల రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో జరిగిన మున్సిపాలిటీ, మునిసిపల్ కార్పొరేషన్ తో పాటు సర్పంచ్ ఎన్నికల్లో ఫలితాలు అన్నారు. సొంత పార్లమెంట్ నియోజకవర్గంలో కూడా మునిసిపల్ కార్పొరేషన్ పొందకుండా ఈరోజు ఫెయిలూర్ ఎంపీగా అరవింద్ నిలిచారన్నారు. అయినా సిగ్గులేకుండా 15 రోజులకోసారి ప్రెస్ మీట్ లు పెడుతూ.. ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

ఇక దేశంలో బీజేపీ అసమర్థ పాలన సాగిస్తుందని విమర్శించారు. దేశంలో ఓ వైపు ధరలు పెరిగిపోతూ.. సామాన్యులు ఇబ్బందులు పడుతుంటే.. మరోవైపు పేదరికం నిరుద్యోగం పేట్రేగిపోతుందని చెప్పారు. పాలన గాడితప్పుతూ.. ప్రజల పాలిట శాపంగా మారిందన్నారు. నీట్ పేపర్ లీకులు ఇతరత్రా సంఘటనలే ఇందుకు నిదర్శనమన్నారు.బీజేపీ వైఫల్యాలను కప్పిపుచ్చడానికి కాంగ్రెస్ పై అనవసరపు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. రాబోవు రోజుల్లో దేశంలో బీజేపీ పోయి కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని తెలంగాణలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని దీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వాన్ని ప్రశ్నించే స్థాయి ఎంపీ అరవింద్ కు లేదన్నారు. ఇప్పటికైనా అనవసరపు చిల్లర మాటలు మానుకొని జిల్లా, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుండి నిధులు తెచ్చి అంశంపై దృష్టి సారించాలని హితవు పలికారు.కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాకు తెచ్చింది ఇవే ..!

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నిజామాబాద్ జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తోందన్నారు. అందులో భాగంగానే జిల్లాకు ఇంజనీరింగ్ కళాశాల, వ్యవసాయ కళాశాల మంజూరు తో పాటు రూ. 600 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ (బోధన్,ఆర్మూరు, నిజామాబాద్) మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా తెలంగాణ విశ్వవిద్యాలయంలో దాదాపు రూ.100 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. జిల్లాను వ్యవసాయరంగంలో అభివృద్ధి చేస్తూ.. ఈ యేడు యాసంగి సీజన్ ధాన్యం సేకరణలో రాష్ట్రంలోనే నిజామాబాద్ జిల్లా అగ్రగామిగా నిలిచిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 5.68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించగా అందుకు సంబంధించిన రూ. 1358 కోట్లు 61,442 మంది రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ప్రజలు చాలా తెలివైన వారని ప్రతిదీ గమనిస్తూ ఉంటారని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో బీజేపీ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు.

# ధాన్యానికి అనుగుణంగా లారీల సంఖ్య పెంచాలి

**రాజన్న సిరిసిల్ల :** ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం, వాహనాల ద్వారా ధాన్యం తరలింపు, హమాలీల సంఖ్య పెంపు, అన్ లోడింగ్ చేయడం, రైతులకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై సోమవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పౌర సరఫరాల, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, రవాణా, మెప్మా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ప్రతి రోజు ఉదయం 8.00 గంటలకు జిల్లా కలెక్టర్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిస్తున్నారు.జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తూకం వేయడం, తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు, గోదాములకు తరలించడంపై అధికారులు దృష్టి సారించి, క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోళ్ళ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు



కేంద్రాల నుంచి తూకం వేసిన ధాన్యం బస్తాలను తరలించేందుకు సరిపడా వాహనాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో డిమాండ్ కు అనుగుణంగా వాహనాలు సమకూర్చాలని సూచించారు. రైస్ మిల్లులు, అపరల్ పార్క్ లో ధాన్యం అన్ లోడింగ్ చేయడం కోసం హమాలీల కొరత లేకుండా చూడాలని, డిమాండ్ కు అనుగుణంగా పెంచి, ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. హమాలీలకు భోజనం, వైద్య సేవలు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వద్ద కేటాయించిన రెవెన్యూ, ఇతర శాఖల సిబ్బంది సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలని, క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# మెట్రో రైళ్లకు కొత్త కోచ్‌లు

**హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు శుభవార్త. రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి ప్రయాణికులకు నిల్చోని ప్రయాణం చేసే బాధ తప్పనుంది. హాయిగా కూర్చోని ప్రయాణం చేయవచ్చు. ప్రభుత్వం కొత్త కోచ్‌ల కొనుగోలుపై కీలక ముందడుగు వేసింది. ఇందుకోసం ఒప్పందం కుదుర్చుకోనుంది. హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు తీపికబురు అందింది. త్వరలో ప్రత్యేక కోచ్‌లు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం తిరుగుతున్న మెట్రో రైళ్లల్లో కొత్త కోచ్‌లను ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఉన్న రైళ్లల్లోని కోచ్‌లు ప్రయాణికుల రద్దీ అవసరాలకు తగ్గట్లు లేవు. రద్దీ ఎక్కువగా ఉండటంతో ప్రయాణికులు నిల్చోని ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఉదయం, సాయంత్రం వేళల్లో రద్దీ మరింత ఎక్కువగా ఉండటంతో కనీసం నిల్చోని ప్రయాణం చేయడానికి కూడా ఖాళీ ఉండటం లేదు. దీంతో తర్వాతి ట్రైన్ కోసం నిరీక్షించాల్సి వస్తోంది. ప్రస్తుతం సమ్మర్ కావడంతో మెట్రోలో రద్దీ విపరీతంగా పెరిగింది. జనంతో మెట్రో రైళ్లు కిటకిటలాడుతున్నాయి.ఈ క్రమంలో మెట్రో రైళ్లల్లో కొత్త కోచ్‌లు తీసుకురావాలని అధికారులు ఎప్పటినుంచో భావిస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పుడు మరో ముందడుగు పడింది. ఇటీవల మెట్రోను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంతో కొత్త కోచ్‌ల ప్రతిపాదన మరోసారి తెరపైకి వచ్చింది. ఇందుకు వేగంగా చర్యలు చేపడుతున్నారు. దాదాపు 60 కొత్త కోచ్‌లను కొనుగోలు చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. కొత్త కోచ్‌ల కోసం బెంగళూరుకు చెందిన భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్‌తో చర్చలు జరుపుతోంది. ఆ సంస్థ కొత్త కోచ్‌లను సరఫరా



చేయనుండగా.. త్వరలో ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోనుంది. త్వరలోనే అధికారికంగా ఒప్పందం కుదిరే అవకాశాలున్నాయని తెలుస్తోంది.

15 నెలల్లోనే కొత్త కోచ్‌లు సరఫరా

తెలంగాణ ప్రభుత్వం ఆర్డర్ ఇస్తే.. 15 నెలల్లోనే కొత్త కోచ్‌లను బీఈఎంఎల్ సరఫరా చేయనుంది. ప్రస్తుతం నగరంలోని మూడు కారిడార్లలో 56 మెట్రో రైళ్లు సర్వీసులు అందిస్తున్నాయి. ఒక్కో రైలుకు 3 కోచ్‌లు మాత్రమే ఉండగా.. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ఇవి సరిపోవడం లేదు. దీంతో కొత్త కోచ్‌లను ఏర్పాటు చేస్తే ప్రయాణికుల కష్టాలు తీరనున్నాయి. ప్రయాణికులు నిల్చోని ప్రయాణం చేసే సమస్య కాస్త తగ్గుతుంది. రైళ్ల ఫ్రీక్వెన్సీ పెరగడమే కాకుండా ప్రయాణికుల సీటింగ్ సామర్థ్యం పెరుగుతుంది. దీని వల్ల మెట్రో ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణం అందనుంది.

## తెలంగాణలో పాదర్శకంగా సులభతరమైన పౌర సేవలను అందిస్తున్నాం

**హైదరాబాద్** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింపుల్ ఈ-గవర్నేన్స్ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వ కేబినెట్ సెక్రెటరీ డాక్టర్ టివి సోమనాథన్ ఆయా రాష్ట్రాల చీఫ్ సెక్రెటరీలను ఆదేశించారు. సోమవారం కేంద్ర కేబినెట్ సెక్రెటరీ తమిళనాడు ప్రభుత్వం అనుసరిస్తున్న బతిఎజూశ్రీవణనీల ఈ-గవర్నెన్స్ విధానాన్ని ఇతర రాష్ట్రాలు కూడా ఆయా రాష్ట్రాలలో ఉన్న నిబంధనల మేరకు ప్రజలకు సరళతరమైన,మెరుగైన ప్రభుత్వ సేవలను అందించేందుకు ప్రయత్నించాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ-గవర్నెన్స్ విధానాన్ని వివరించారు. ప్రజలకు పాదర్శకంగా సులభతరమైన పౌర సేవలను అందిస్తున్నామని, ఎప్పటికప్పుడు వివిధ విభాగాల వారీగా ఆన్ లైన్ లో డ్యాష్ బోర్డుల ద్వారా తెలియజేస్తున్నామన్నారు. మున్సిపల్, ఇండస్ట్రీస్, ఎడ్యుకేషన్, ఎనర్జీ, రెవెన్యూ తదితర శాఖల్లో ఈ-గవర్నెన్స్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. కేబినెట్ సెక్రెటరీ సిఎస్ కె. రామకృష్ణారావును ఈ-గవర్నెన్స్ విధానంపై అభినందించారు. తమిళనాడు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని కూడా అధ్యయనం చేసి ప్రజలకు ఎలాంటి ఆర్థికభారం, ఇతర ఇబ్బందులు కలగకుండా రాష్ట్రంలో ఈ-గవర్నెన్స్ విధానాల్లో మార్పులు చేస్తామన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ సిఎస్ నవీన్ మిట్టల్, ముఖ్యకార్యదర్శి యోగితారాణా, శీకాగోయల్, సెక్రెటరీలు రఘునందన్ రావు, ఇ.శ్రీధర్, అనితా రామచంద్రన్, హౌసింగ్ ఎం.డి వి.పి. గౌతం, సెర్ప్ సిఇఒ దివ్య, తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులను ప్రారంభించిన వరంగల్ సీపీ

వరంగల్ : పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని మోటార్ ట్రాన్స్ పోర్ట్ విభాగంలో పోలీస్ కార్ల మరమ్మత్తుల కోసం నూతనముగా నెలకొల్పబడిన భారీ హైడ్రాలిక్ యంత్రంతో పాటు, వాహన టైర్లను తొలగించి, అమర్చే యంత్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, సోమవారం ప్రారంభించారు. అనంతరం పోలీస్ కమిషనర్ అధికారులతో కలసి ఈ యంత్రాల పనితీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ యం.టి విభాగంలో వాహనాల మరమ్మత్తుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన యంత్రాల ద్వారా పోలీస్ వాహనాల మరమ్మత్తు కోసం ప్రైవేట్ రిపేర్ సెంటర్లపై ఆధారపడకుండా స్వయంగా మరమ్మత్తులు చేపట్టడం ద్వారా సమయంతో పాటు, కొద్ది మొత్తంలో వ్యయాన్ని అదా చేసుకోవచ్చని, పోలీస్ వాహనాలను వినియోగించే అధికారులు, సిబ్బంది వాటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టడం ద్వారా వాహనాలను మరమ్మత్తుల కోసం పంపించాల్సిన అవసరం ఉండదని సీపీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ అంకిత్ కుమార్, దార కవిత, అదనపు డీసీపీలు సురేష్ కుమార్, రవి, ప్రభాకర్ రావు, శ్రీనివాస్,ఏసీపీలు నాగయ్య, అంతయ్య, సురేంద్ర, జితేందర్ రెడ్డి,సత్యనారాయణ, జాన్ నర్సింహులు ఆర్.ఐలు శ్రీధర్, స్పర్జన్ రాజ్, సతీష్, చంద్రశేఖర్, శ్రీనివాస్ తో ఇతర అధికారులు యం. టి విభాగం సిబ్బంది పాల్గొన్నారు


## కేబీఆర్ పార్క్ చుట్టూ పనులకు బ్రేక్...

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని ప్రముఖ కాసు బ్రహ్మానందరెడ్డి జాతీయ పార్క్ పరిసరాల్లో చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కేబీఆర్ పార్క్ చుట్టుపక్కల ఉన్న చెట్లను నరకవద్దని ఆదేశిస్తూ న్యాయస్థానం స్టే విధించింది. ముఖ్యంగా కేబీఆర్ పార్క్ సమీపంలో 35 మీటర్ల పరిధిలో ఉన్న చెట్లను ఎలాంటి పరిస్థితుల్లోనూ టచ్ చేయవద్దని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులను తగ్గించేందుకు కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లైఓవర్ల నిర్మాణాన్ని చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగానే వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం కింద పనులు ప్రారంభించింది. అయితే, ఈ నిర్మాణాల వల్ల పర్యావరణానికి, పార్కులోని జీవవైవిధ్యానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు సోమవారం నాడు స్టే ఇచ్చింది.సుప్రీంకోర్టు తాజాగా విధించిన స్టేతో కేబీఆర్ పార్క్ జంక్షన్ పరిసరాల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఆర్‌డీపీ ఫ్లైఓవర్ పనులకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని కోర్టు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారానికి సంబంధించిన తదుపరి విచారణను సుప్రీంకోర్టు జులై 27వ తేదీకి వాయిదా వేసింది.నగరం మధ్యలో ఉన్న కేబీఆర్ పార్క్ చుట్టుపక్కల చెట్లను కొట్టివేస్తున్నారని సామాజికవేత్తలు, పర్యావరణ ప్రేమికులు కొన్ని రోజుల నుంచి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెట్ల నరికివేతతో పర్యావరణానికి ప్రతికూల ప్రభావం ఉంటుందని, ఆక్సిజన్ కూడా తగ్గిపోతుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో చెట్ల నరికివేతపై కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పిటిషన్లు విచారించిన సుప్రీంకోర్టు తదుపరి విచారణ (జులై 27) వరకు చెట్లను టచ్ చేయవద్దని ఆదేశాలు జారీ చేసింది.

**మాజీ సీఎం పేరు మీదుగా పార్కుకు పేరు..**

కేబీఆర్ పార్క్ (కాసు బ్రహ్మానంద రెడ్డి జాతీయ పార్క్) అనేది హైదరాబాద్‌లోని అత్యంత ప్రముఖమైన, విలాసవంతమైన ప్రాంతమైన జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ మధ్య విస్తరించి ఉన్న ఒక జాతీయ పార్కు. ఈ పార్కును 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి జ్ఞాపకార్థం ఆయన పేరు మీదుగా నామకరణం చేశారు. 1998లో కేంద్ర ప్రభుత్వం దీనిని జాతీయ పార్కుగా ప్రకటించింది. కేబీఆర్ పార్కు ప్రాంగణంలోనే హైదరాబాద్ చివరి నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ నిర్మించిన ప్రముఖ చిరాన్ ప్యాలెస్ కూడా ఉంది.నగర నడిబొడ్డున ఉన్నప్పటికీ ఈ పార్కులో వందలాది జాతుల పక్షులు, సీతాకోకచిలుకలు, నెమళ్లు, పాములు, చిన్న వన్యప్రాణులు (ముళ్లపందులు, అడవి పిల్లులు వంటివి) ఉన్నాయి. హైదరాబాద్ నగరానికి ఇది ఒక పెద్ద ఆక్సిజన్ అందించే ప్రాంతం లాంటిది. ఇక్కడ చుట్టూ ఉన్న వాకింగ్ ట్రాక్ నగరంలోని రాజకీయ నాయకులు, సినీ సెలబ్రిటీలు, వ్యాపారవేత్తలు, స్థానిక ప్రజలకు మార్నింగ్, ఈవెనింగ్ వాక్‌ల కోసం మంచి వేదికగా నిలుస్తుంది.

## 28నే బక్రీద్



**హైదరాబాద్ :** ఈద్ అల్-అధా (బక్రీద్) అనేది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే పవిత్రమైన పండుగ. ఇది ఇస్లామిక్ క్యాలెండర్‌లోని చివరి నెల అయిన ధు అల్-హిజ్జా 10వ రోజున వస్తుంది.. అయితే.. ఈ సారి బక్రీద్ పండుగ తేదీపై గందరగోళం నెలకొంది. ఎందుకంటే.. దుల్ హిజ్జా (నెలవంక దర్శనం ఆలస్యం కావడం.. దీంతో పండుగ తేదీ మారిందని.. పండుగను అనుకున్న రోజు తర్వాత నిర్వహించుకోవాలని ముస్లిం మతపెద్దలు ప్రకటించారు. దీంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు బక్రీద్ సెలవు తేదీని మార్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ అధికారిక క్యాలెండర్‌లో మే 27న బక్రీద్ సెలవు ప్రకటించినప్పటికీ.. దుల్ హిజ్జా నెలవంక దర్శనం ఆలస్యం కావడంతో పండుగ తేదీ ఒకరోజు తర్వాత మారింది.నెలవంక దర్శనం తర్వాత.. హైదరాబాద్ పాతబస్తీలో ప్రత్యేక సమావేశమైన ముస్లిం మత పెద్దలు, ఉలమా వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈసారి బక్రీద్ పండుగను మే 28 గురువారం జరుపుకోనున్నారు. దీంతో ప్రభుత్వం కూడా అధికారిక సెలవును ఒక రోజు వాయిదా వేసి 28వ తేదీకి మార్చాలని ముస్లిం మత పెద్దలు, పలు సామాజిక సంస్థలు డిమాండ్ చేస్తున్నాయి.సదర్ మజ్లిస్-ఎ-ఉలమా-ఎ-దక్కన్ ప్రకటించిన ప్రకారం.. ఆదివారం హైదరాబాద్‌తో పాటు తెలంగాణ రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోనూ నెలవంక కనిపించలేదు. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం నెలవంక కనిపిస్తేనే పండుగ తేదీలకు ఆధారం కావడంతో జీ ఖాదా నెల 30 రోజులు పూర్తవుతుందని నిర్ణయించారు.ఈ నేపథ్యంలో మే 19ను జిల్ హిజ్జా తొలి రోజుగా ప్రకటించారు. దాంతో బక్రీద్ పండుగ మే 28న జరగనుంది. ఇప్పటికే ప్రభుత్వం మే 27ను అధికారిక సెలవుగా ప్రకటించడంతో ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపార వర్గాల్లో కొంత అయోమయం నెలకొంది.ముఖ్యంగా ముస్లిం ఉద్యోగులు, విద్యార్థులు పండుగ రోజు సెలవు ఉండేలా ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు. మతపెద్దలు కూడా నెలవంక ఆధారంగా నిర్ణయించిన తేదీ ప్రకారమే పండుగ నిర్వహించాల్సి ఉంటుందని, అందువల్ల సెలవు తేదీ కూడా మారాల్సిందేనని స్పష్టం చేస్తున్నారు

# సంపాదకీయం

## ఒకప్పుడు అప్రతిహతం.. నేడు హతం!


దేశంలో కమ్యూనిజం సిద్ధాంతాలను బలోపేతం చేసిన కమ్యూనిస్టు పార్టీలు.. తాజా ఎన్నికలతో కనుమరుగయ్యాయి. ప్రజా పాలనలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన సీపీఐ, సీపీఎం పార్టీలు.. పలు రాష్ట్రాల్లో అధికారం చలాయించాయి. అయితే.. ఒక్కొక్క దశలో ఎదురైన అనేక సంఘర్షణల కారణంగా కాలానికి అనుగుణంగా దూసుకుపోయే తత్వాన్ని అలవరుచుకోని కామ్రేడ్లు.. ప్రజా క్షేత్రంలో తమను తామే ఓడించుకుని.. అధికారానికి దూరమయ్యారు. తాజాగా కేరళలో ఎల్‌డీఎఫ్ కూటమి సైతం ఓటమి పాలవడంతో దేశంలో ఎక్కడా కమ్యూనిస్టుల ప్రభుత్వం లేకుండా పోయింది. మొత్తం 36 రాష్ట్రాల్లో ఎక్కడా కమ్యూనిజం ప్రభావం కూడా కనిపించకపోవడం గమనార్హం. 1980వ దశకంలో, సీపీఐ(ఎం) నేతృత్వంలోని వామపక్ష పార్టీలు కేరళ, త్రిపుర, పశ్చిమ బెంగాల్‌లను ఏకకాలంలో పాలించాయి. లోక్‌సభలోనూ సత్తా చాటాయి. 2004లో 60కి పైగా సీట్లు గెలుచుకుని అత్యున్నత స్థాయికి చేరుకున్నాయి. భారత్–అమెరికా అణు ఒప్పందంపై లోక్‌సభలో దాదాపు 60 మంది ఎంపీలు ఉన్న వామపక్ష కూటమి మద్దతు ఉపసంహరించుకోవడంతో, మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం బలపరీక్షను ఎదుర్కోవలసి వచ్చింది. ఇది అప్పట్లో పెను సంచలనంగా మారింది.పశ్చిమ బెంగాల్‌లో 1977 నుండి 2011 వరకు వామపక్ష కూటమి అధికారంలో ఉంది. ఈశాన్య రాష్ట్రం త్రిపురను 1993 నుండి 2018 వరకు పాలించింది. ఇక, కేరళలో ప్రతి ఐదేళ్లగా అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్ తాజా ఎన్నికల్లో అధికారం కోల్పోయింది. 1977లో పశ్చిమ బెంగాల్‌లో సీపీఐ(ఎం) అధికారంలోకి వచ్చింది. తద్వారా ఏ రాష్ట్రంలోనైనా ఏ పార్టీకి దక్కని సుదీర్ఘ నిరంతర పాలనకు నాంది పలికింది. జ్యోతి బసు 23 సంవత్సరాలకు పైగా ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2000లో బుద్ధదేబ్ భట్టాచార్య సీఎం అయ్యారు. ఆ తర్వాత వామపక్షాలు మరో 11 సంవత్సరాల పాటు బెంగాల్‌ను పాలించాయి. ఈశాన్య రాష్ట్రం త్రిపురలో 1993 నుండి 2018 వరకు వామపక్షాలు అధికారం దక్కించుకున్నాయి. 1993లో రాష్ట్రంలో వామపక్షాలు ఘనవిజయం సాధించాయి. అసెంబ్లీలోని 60 స్థానాలకు గాను సీపీఐ(ఎం) ఒక్కటే 44 స్థానాలను గెలుచుకుంది. 1998 వరకు దశరథ్ దేబ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆ తర్వాత మాణిక్ సర్కార్ బాధ్యతలు స్వీకరించి 20 సంవత్సరాల పాటు ఆ పదవిలో కొనసాగారు. త్రిపురలో 25 ఏళ్ల వామపక్ష కూటమి పాలన 2018లో బీజేపీ అనూహ్యంగా ఓడించడంతో ముగిసింది. 2023లో బీజేపీ విజయాన్ని పునరావృతం చేసింది.కేరళలో సీపీఐ(ఎం) పేలవమైన ప్రదర్శనతో వామపక్షాల చివరి కంచుకోట కూలిపోయింది. ప్రస్తుత ఓట్ల లెక్కింపు సరళి ప్రకారం, ఈ దక్షిణ రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ సునాయాసమైన ఆధిక్యాన్ని సాధించింది. 2016లో అధికారంలోకి వచ్చిన పినరయి విజయన్ నేతృత్వంలోని సీపీఐ(ఎం) లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్) ప్రభుత్వం అధికారం నుంచి దిగిపోయింది. 1977 తర్వాత తొలిసారిగా భారతదేశంలో కమ్యూనిస్ట్ ముఖ్యమంత్రి లేక పోవడం గమనార్హం. మరో వైపు దేశవ్యాప్తంగా కార్మికులు, కర్షకుల ఉద్యమా లకు పెట్టింది పేరుగా ఈ పార్టి ప్రాభవం దక్కించుకుంది. గత వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమాల చరిత్ర మహోన్నతమైనది. రష్యా అక్టోబర్ విప్లవ ప్రభావంతోనే ఇండియాలో కూడా 1925లోనే రాడికల్ హ్యూమనిస్టు యంయన్.రాయ్, దత్,యస్ఏ డాంగే, తదితర కార్మిక నేతల నేతృత్వంలో "కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా" సీపీఐ కి అంకురార్పణ జరిగింది. ఆనాటి బ్రిటిష్ వలసవాదులు కమ్యూనిస్టు పార్టీపై నిషేధం విధించడంతో అప్పట్లో రహస్యంగా పనిచేయవలసి వచ్చింది. దేశ వ్యాప్తంగా కమ్యూనిస్టులు ఎన్నెన్నో ఉద్యమాలు చేసారు. గ్రామీణ రైతాంగ ఉద్యమాలు మొదలు, పట్టణ పారిశ్రామిక కార్మికుల ఉద్యమాలు, సింగరేణి, ఆర్టీసీ కార్మికులు , ఉపాధ్యాయ, బ్యాంకు, రైల్వే, ఆర్టీసీ , ఎలక్ట్రిసిటీ , టెలిఫోన్, ప్రభుత్వ ఉద్యోగులైతేనేమి, బీడీ కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులైతేనేమి, ఇళ్ల స్థలాల ఉద్యమాలైతే నేమి , జీతాలు, కూలీలు, బోనసులు, పని పరిస్థితుల మెరుగుదల మొదలైన వన్నీ కోట్లాది ప్రజలకు అందిన మేరకు అవన్నీ కమ్యూ నిస్టు ఉద్యమాల ఫలితాలే. లక్షలాది కమ్యూనిస్టు కార్యకర్తల , నాయకుల త్యాగాల ఫలితమే నేడు అమలులో ఉన్న ప్రావిడెంటు ఫండ్ , పెన్షన్, సెలవులు, 8 గంటల పని, తదితర సౌకర్యాలు. ఆదివాసీ గిరిజనులకు,పేదలకు కొన్నయినా భూములు దక్కాయంటే కమ్యూనిస్టులు, నక్సలైట్లు, మావోయిస్టులు, వేలాది మంది ప్రాణ త్యాగాలతో సాధించి పెట్టినవే. ఇంతటి మహత్తర ఉద్యమాల చరిత్ర వేల వేల పేజీలు వేలాది పుస్తకాలుగా డాక్యుమెంట్లుగా రికార్డయి వున్నాయి.నిజానికి కాంగ్రెస్ పార్టీ గురించి చాలా మంది చర్చిస్తారు. కానీ, కాంగ్రెస్ కంటే కూడా ముందుగానే గ్రామాల్లో పరిఢవిల్లిన పార్టీ సీపీఐ అంటే ఆశ్చర్యం వేస్తుంది. ఏ గ్రామానికి వెళ్లినా.. నాలుగు రోడ్ల కూడలిలో ఎర్ర జెండా ఎగరేసే దిమ్మెలు దర్శనమిస్తాయి.కనీసంలో కనీసం పది మంది అయినా.. నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో కనిపిస్తారు. అలా ఒకప్పుడు ప్రాభవాన్ని సంతరించుకున్న పార్టీ, పశ్చిమబెంగాల్, కేరళ, త్రిపుర తదితర రాష్ట్రాల్లో అధికారంలోకి కూడా వచ్చింది. నైజాం రాజరికం ఉన్న తెలంగాణ రాష్ట్రం లో భూస్వామ్య శృంఖలాలు తెంచడంలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర కీలకమైనది.ఆంధ్రమహాసభ కార్యక్రమం లో రహస్యంగా ప్రవేశించి గ్రంధాలయ ఉద్యమం,రాత్రి బడులు లాంటి చిన్న చిన్న సంస్కరణలు ద్వారా రైతాంగ ఉద్యమానికి పునాదులు వేసింది.చివరకు అది 'తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం' గా మారి ఐదు లక్షల గ్రామాలకు ఎర్రజెండా విస్తరించింది."దున్నే వానికే భూమి"కీలక నినాదం ను ముందుకు తేవడం ద్వారా దేశంలో భూసంస్కరణలు అమలు జరపడానికి కమ్యూనిస్టుల పోరాటమే మూలం.సైద్దాంతిక గందరగోళం మధ్య సరైన పంథాలో పయనం సాగించలేకపోయిన భారత కమ్యూనిస్ట్ పార్టీ 1964లో రెండుగా చీలింది. సీపీఐ నుంచి కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) సీపీఎం పార్టీ అవతరించింది. సీపీఐకి చండ్ర రాజేశ్వరరావు, నల్లమల్ల గిరి ప్రసాద్, సీపీఎంనకు పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య లాంటి దిగ్గజాలు నేతృత్వం వహించారు. కమ్యూనిస్టు పంథా విషయంలో తిరిగి సీపీఎం పార్టీలో తలెత్తిన విభేధాల మూలంగా 1967లో మరో చీలికకు దారితీసి 'నక్సల్ బరీ 'గ్రామంలో తలెత్తిన తిరుగుబాటుతో (భారత కమ్యూనిస్ట్ పార్టీ మార్క్సిస్టు, లెనినిస్ట్ పార్టీ ,సీపీఐ(ఎంఎల్)గా ఉనికిలోకి వచ్చింది.బెంగాల్ నక్సల్బరీ రైతాంగ ఉద్యమం విభేదాలలోనే చారుమజుందార్, కానూసన్యాల్, వినోద్ మిశ్రా లాంటి నేతలు నక్సలైట్ ఉద్యమానికి బాటలు వేశారు. ఆంధ్రప్రదేశ్ లో దేవులపల్లి వెంకటేశ్వరరావు,తరిమల నాగిరెడ్డి, చండ్ర పుల్లారెడ్డి,పైలా వాసుదేవరావు, కొండపల్లి సీతారామయ్య లాంటి నేతలు పనిచేశారు. కమ్యూనిస్టు ఉద్యమంలో నిజానికి1948 నుండే చీలికలు మొదలయ్యాయి. 1948లో శిబ్దాశ్ ఘోష్ విడిపోయి వేరే పార్టీని ఉద్యమాలను నిర్మించారు. అది నేటికీ బలమైన ట్రేడ్ యూనియన్ గా జాతీయ స్థాయిలో కొనసాగుతుంది. నేటికి కూడా కమ్యూనిస్టులు అనేక చీలికలు పేలికలు కావడంతో వారి ఉద్యమాలు కొన్ని ప్రాంతాలకే పరిమితమయ్యాయి. తెలుగు రాష్ట్రాల్లోనే సీపీఐ ఎంఎల్ లో అనేక చీలికలు కనిపిస్తాయి. జనశక్తి, ప్రజాపంథా, ప్రతిఘటన, ప్రజాప్రతిఘటన, లిబరేషన్, న్యూడెమోక్రసీ, మావోయిస్టు పార్టీ యూసీసీఆర్ఐ ఎంఎల్ ఇలా చెప్పుకుంటూ పోతే పదుల సంఖ్యలో చీలికలుగా కమ్యూనిస్టు పార్టీ ముక్కలుచెక్కలైంది.నేడు వివిధ పార్టీలుగా , గ్రూపులుగా ఉన్నప్పటికీ వారంత కమ్యూనిస్టు వారసులే అని పేర్కొనవచ్చు. రష్యా, చైనా తదితర తమ్యూనిస్టు దేశాలు కూడా మార్కెట్ ఎకానమిలో భాగమై ముందుకు సాగుతున్నారు. అంబేద్కర్, నెహ్రూ, లోహియా , కమ్యూనిస్టులు ఎంతో ఆశలు పెట్టుకున్న నేషనలైజేషన్ స్థానంలో యూ టర్న్ తీసుకొని ప్రపంచీకరణ పేరిట ప్రయివేటీకరణ ముందుకు సాగుతున్న దశ. ఎన్నో ఉద్యమాలతో సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానం స్థానంలో తిరిగి పన్నెండు, పద్నాలుగంటల పని విధానం చాపకింది నీరులా ముందుకు వస్తున్నది. సంఘటిత శక్తుల్లో నీరసం ఆవహించింది. వందేళ్లలో ఊహించని వారెందరో ఆర్థిక వ్యవస్థలో ఎదిగి రాజకీయాలను నిర్దేశిస్తున్నారు. కార్మిక వర్గాన్ని సమిష్టి పారిశ్రామిక వర్గంగా ఎదిగించాలనే ఆలోచన చేయకపోవడం వల్ల కమ్యూనిస్టు లకు సొంత వనరులు , సొంత లాబీలు తగ్గి పోయాయి.

# కేరళ కిరీటం సతీశన్‌కు...



పదేళ్ల సుదీర్ఘకాలం తర్వాత కేరళ ప్రజలు మెచ్చి చరిత్రాత్మక విజయాన్ని కట్టబెడితే ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎంపిక చేసుకోవటానికి కాంగ్రెస్ పదిరోజుల సుదీర్ఘ సమయం తీసుకుంది. ఎట్టకేలకు వడస్సేరి దామోదరన్ సతీశన్‌కు ఆ పదవి కట్టబెట్టాలని గురు వారం నిర్ణయించింది. ఈ కాంగ్రెస్ మార్కు కథ అన్నిచోట్లా ఉండేదే. కాకపోతే ఆ పార్టీకి మెజారిటీ లభించే రాష్ట్రాలు కుంచించుకుపోతుండటంవల్ల ఇటీవలి కాలంలో ఆ సంగతి ఎవరికీ పెద్దగా తెలియకుండాపోయింది. కేరళలో సతీశన్‌తోపాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, సీనియర్ నేత రమేష్ చెన్నితల కూడా సీఎం రేసులో ఉన్నారు. వారి మధ్య తీవ్ర పోటీ ఉంది. అంతేకాదు... కేరళలో వారి ఇళ్ల దగ్గర గత పది రోజులుగా సాగుతున్న హడావుడికి అంతూ పొంతూ లేదు. ఏ క్షణంలోనైనా తమ నాయకుణ్ణి అధిష్టానం ఎంపిక చేస్తుందని ఆ నాయకుల్ని సమర్థిస్తున్న పార్టీ కార్య కర్తలు రాత్రింబగళ్లు ఆశగా ఎదురుచూశారు. బెదిరింపులు, ఆగ్రహ ప్రకటనలు సరేసరి. అందుకే ఎంపికలో తీవ్ర జాప్యం చోటుచేసుకుంది. అంతిమ నిర్ణయం అధిష్టానానిదేనని చెప్పడం, శాసనసభాపక్షం తీర్మానం ఆమోదించటం రివాజు. అయితే మెజారిటీ సభ్యుల మనోభావాల్ని పరిగణనలోకి తీసుకోవాలన్న మెలిక ఎప్పుడూ ఉంటుంది. మొత్తం 140 స్థానాలున్న కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 63 స్థానాలు లభించగా, ఆ పార్టీ ఆధ్వర్యంలోని యునైటెడ్ డెమాక్రటిక్ ఫ్రంట్(యూడీఎఫ్) కూటమికి మొత్తంగా 102 వచ్చాయి. ఇలా భారీ స్థాయిలో జనం ఆమోదముద్ర ఉన్నా, కూటమి పక్షాలు ఆ అంశాన్ని త్వరగా పూర్తిచేసుకోవాలని ఒత్తిడి చేస్తున్నా పార్టీ అధిష్టానం అడుగు ముందుకేయలేక పోయిందంటే సమస్య ఎంత జటిలంగా మారిందో అర్థం చేసుకోవచ్చు. ఏఐసీసీ నాయకుడిగా తనకున్న పలుకుబడితో అధికశాతం మందికి కేసీ వేణుగోపాల్ టిక్కెట్లు ఇప్పించుకోగలిగారు. అందుకే ఎన్నికైన 63 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో ఏఐసీసీ పరిశీలకులు విడివిడిగా భేటీ అయినప్పుడు 47 మంది ఆయన వైపే మొగ్గారు. ఎమ్మెల్యే కాకపోయినా ఇంతమంది ఆయన వెనకుండటం చిన్న విషయం కాదు. అయితే మిత్ర పక్షాలు, ముఖ్యంగా ఐయూఎంఎల్ మరో నాయకుడు వీడీ సతీశన్‌కు ఇవ్వాలని సూచించాయి. మొన్నటివరకూ విపక్ష నేతగా ఉండటంవల్ల ఆ పార్టీలతో ఏర్పడిన సాన్నిహిత్యం సతీశన్‌కు పనికొచ్చినట్టుంది. రమేష్ చెన్నితలకు మద్దతు పలికినవారి సంఖ్య స్వల్పం. ఎన్నికలొస్తే ఓటమిపాలవుతామన్న బెరుకుకన్నా, గెలిస్తే ఎవరిని ఎలా ఒప్పించా లన్న చింత పార్టీ అధినాయకత్వానికి అధికం. ఇందుకు తనను తానే నిందించుకోవాలి. రాష్ట్రాల్లో పార్టీ ఎదుగుదలకు విశేషంగా కృషిచేస్తూ, ప్రజానీకంలో పట్టు సాధించిన వారంటే నాయకత్వానికి భయం. అందుకే వారికి సమాంతరంగా మరొకరిని ప్రోత్సహించటం అలవాటు. గతంలో రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి చోట్ల ముఠా కక్షలు ముదిరి పార్టీ చీలికదాకా పోయింది. కాంగ్రెస్‌లో ఎప్పటికీ తనకు భవిష్యత్తు ఉండబోదన్న నిర్వేదంతో ప్రస్తుత కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వంటి వారు రాజీనామా చేసి బీజేపీలో చేరారు. నిజానికి కేరళ విషయంలో జరిగినంత జాప్యం గతంలో రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మధ్యప్రదేశ్ వంటి చోట్ల లేదు. ఆ రాష్ట్రాల్లో కూడా సీఎం కుర్చీ కోసం నాయకులు నువ్వా నేనా అన్నట్టు పోటీపడ్డారు. ఎన్నికలకు ముందే కాంగ్రెస్‌లో ముఠా తగాదాలు బయటికొచ్చాయి. అయితే పార్టీలోని యువతరం ఎక్కువగా సతీశన్‌వైపే మొగ్గింది. కొందరు మహిళా కార్యకర్తలను లైంగికంగా వేధించిన నేతలపై చర్య తీసుకోవటంలో సతీశన్ వెనకాడకపోవటం, ఫలానా కులంవారూ, మతంవారూ దూరమవుతారని ఎందరుచెప్పినా వినకపోవడం యువతను ఆకర్షించింది. మంత్రిగా అనుభవం లేకున్నా నిజాయితీ, మంచి చదువరి కావటం, మేధోపరమైన అంశాలు చర్చించటంవంటివి సతీశన్‌కున్న అదనపు అర్హతలు. యూడీఎఫ్‌కు వందకుమించి స్థానాలు రాకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న సవాలు కూటమికి ఉత్సాహాన్నిచ్చింది. కాంగ్రెస్‌లో నాయకత్వం దక్కితే సరిపోదు. దాన్ని నిలబెట్టుకోవటానికి భిన్న వర్గాలను ప్రసన్నం చేసుకోవాలి. వారి ఆకాంక్షలు తీర్చాలి. ఆ విషయంలో సతీశన్ ఏ మేరకు విజయం సాధిస్తారన్నది ముమ్ముందు తెలుస్తుంది.

# కరుణరస స్ఫోరకం ఘజ్నవీ ఖండిక



మహాకవి జాషువా రాసిన ఫిరదౌసి కావ్యం తెలుగునాట సుప్రసిద్ధం. 'రాజు మరణించె ఒక తార రాలిపోయె/ కవియు మరణించె ఒక తార గగనమెక్కె/రాజు జీవించు రాతి విగ్రహములందు/సుకవి జీవించు ప్రజల నాలుకల యందు' అనే పద్యం ఇప్పటికీ కవులు వేదిక మీద నిత్యనూత నంగా ఆలపిస్తున్నారు. ఫిరదౌసి కవి విషాద జీవితాన్ని జాషువా కవి రాయడం కన్నా ముందు సురవరం ప్రతాపరెడ్డి 'సుల్తాన్ మహమూద్ ఘజ్నవీ' అనే ఖండిక రాశారు.

ఇది చారిత్రక, కవి జీవితానికి సంబంధించిన కథ. 174 పంక్తుల గీతమాలికలో రాసింది. ఈ మాలిక 1923లో తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురం నుంచి వెలువడిన 'రెడ్డి రాణి' అనే పత్రికలో అచ్చయింది. (సంగిశెట్టి శ్రీనివాస్ సంకలనం చేసిన సురవరం కవిత్వం పుస్తకానికి సుంకిరెడ్డి నారాయణ రెడ్డి ముందుమాట). ఇందులోని అంశం భారతదేశంపై అనేకమార్లు దండయాత్రలు చేసిన మహమూద్ ఘజ్నవీ చరిత్ర తెలుపడం. మహమ్మదీయులు భారతదేశంపైకి చొరబడడం అతనితోనే మొదలు. హిందువులు ఎంత గొప్పవీరులై అతనినెదిరించారో ఇందులో వివరించారు.

సుమారు 95 పంక్తుల తేటగీతిమాలికలో గజనీ దాడులను, హిం దూదేశాన్ని కొల్లగొట్టడం గురించే వివరించారు. భరత ఖండపు పచ్చిమ భాగమందు/కలదు 'కాబూలు' దేశంబు ఖ్యాతి గాం చి/దానినేలె 'సుబక్తగీన్' ధర్మబుద్ధి/తండ్రి పిమ్మట' మహమూదు తక్తు నెక్కె/ఎక్కి పరరాష్ట్రముల జేర్చి యింపుగాంచె/నంత నతడు హిందూస్థానమంత గెలిచి/ధనముగూర్చి యిస్లాముదనర జేయ/దలచి పలుమాఱు తమి మీద దాడి వెడలె..ఇట్లా అతడు కాబూలు వాడని తండ్రి తరువాత రాజై పొరుగువారిని జయించాడని, ఆ తర్వాత హిందూదేశాన్ని కొల్లగొట్టాలని దాడులు జరిపాడని మొదలవుతుంది. ఒక కథ చెప్పినట్లుగా చరిత్రను సవివరంగా చెప్పారు.

'తక్తు' అనేది మహమ్మదీయులు వాడుకునే మాట. గద్దెనెక్కె అని అర్థం. సింహాసనం అని మనవాళ్లు వాడుకునే మాటకు పర్యాయం వంటిది. సురవరం ఈ ఖండిక రాసేనాటికి నిజాం ప్రభుత్వమే నడుస్తున్నది. తక్తుపై నిజాం ఉన్నాడనేది సాధారణ వాడుక. అదే ఇందులో ప్రయోగించడం సాధారణ ప్రజలకు తెలియడం, ఇస్లాంల కథ కనుక వారి పదాన్నే ప్రయోగించడం ఒక ఔచిత్యం.

ఈ సుదీర్ఘ గీతమాలికలో దాదాపు 20 పంక్తుల్లో ఫిర్దోసి అనే కవి జీవితానికి సంబంధించినది. జాషువా రచించిన సుప్రసిద్ధ ఫిరదౌసి కావ్యం కన్నా తొమ్మిది సంవత్సరాలు ముందుగా దీనిని రాశారు.

సంపన్నుడైన రాజును కవులు ఆశ్రయించారు. అందులో 'ఫిర్దోసి' ఒకరు. ఆతనినే రాజు ఆదేశించాడు.. తన చరిత్రను కావ్యం గా రాయాలని. అందుకు పద్యానికొక అష్రఫీ ఇస్తానని వాగ్దానం చేశాడు.

ఘజ్నవీ ఫిర్దోసి కొక్క వాగ్దాన మిచ్చె
పద్యమున కొక్క యష్రఫీ వరుసనొసగ
అర్ధలక్ష పద్యంబుల నతడు వ్రాసి
పాదుషా మ్రోల నిలిచిన పలికె రాజు
'ఓయి! ఫిర్దోసి యష్రఫీలొసగ జాల
వాని మారుగ రూప్యముల్ పరగ నిత్తు'..

ఇందులో అష్రఫీ అంటే బంగారు నాణేలు, రూప్యములు అంటే వెండి నాణేలు అని అర్థం. మోసం చేసిన రాజును నిందించి కవి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. తరువాత ఒకనాడు మరో కవి ఫిర్దోసి రాసిన కావ్యంలోని పద్యాలను ఘజ్నవీ ముందు పాడి విన్పించాడు. అది విని అవి ఫిర్దోసీ పద్యాలని తెలుసుకొని ఆ కవికి చేసిన అన్యాయం దిద్దుకోవాలని భటులతో తానే కవి వద్దకు వెళ్లాడు. కానీ అప్పటికే ఆ కవి తనువు చాలించాడు. తాను తెచ్చిన ధనమంతా ఫిర్దోసి ఆత్మజులకు అందించాడు. కానీ చివరి కథలో గజనీ తనకు విజయాలను చేకూర్చిన అశ్వాలను, తాను సంపాదించిన ధనరాశులను, కోటబురుజులను చూసి వాటిని విడలేని దుఃఖాన్ని అనుభవించాడు. కన్నీరు కార్చి కార్చి మరునాడే యముని వద్దకు చేరుకున్నాడు.

కొద్దిభాగంలో కవి పరిస్థితిని ఆర్ద్రంగా రచించారు సురవరం. కానీ అనేక విజయాలను సాధించిన ఘజ్నవీ జీవితంలో తెచ్చిన పెనుమార్పులకు ఈ కవి కథ కారణమైంది. ఘజ్నవీ తన అశ్వాలను, ధనరాశులను, చూసి మురిసిపోయి, చరమదశలో వాటిని వదలలేని పరితాపానికి గురయ్యాడు. పరిపరివిధాల వేదనను అనుభవించాడు. అతని వేదన మాన్పించగల దక్షులెవరూ లేరు. కన్నీరు కార్చాడు. ఈ దృశ్యాన్ని కరుణరస స్ఫోరకంగా రాశారు సురవరం. ముగింపుగా ఒక సఅందించే చరణాలు రాశారు.

చావుబ్రతుకులు తిరుగును చక్రగతిని
'సోక్రటీసే'గె శేషించె సాత్వికంబు
'సీజరేగి'నను ప్రతాపి శిఖలు వెలసె
'కృష్ణరాయలు' వెడలిరి కీర్తి మిగిలె
వీరి తనువులు మట్టిలో చేరిపోయె
మూఢబుద్ధిని గలిగె మహమూద నీకు
బియ్యమున నూలు గలిసిన
విధము చూవె
భూమిపై హెచ్చుతగ్గులు పొసగి యుండు
భువనముల నెల్ల సాధించి పూర్ణముగను
పావనాత్మను గోల్పోవ ఫలముగలదె'
యనెడి నీతికి లక్ష్యమై యవతరించి
తేమొ కాని నీ ఘనత యింకెందు గలదు?

ఎంత ప్రపంచాన్ని జయించినా పావనాత్మను, పవిత్రత లేని, నీతి ధర్మం పాటించని వారికి ఘనత ఏముంటుంది? అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు ఎంతటివాడైనా నీతి ధర్మం పాటించడమే లక్ష్యం కావాలనే మానవీయ సందేశం ఉంది. ఇది చారిత్రక ఖండ కావ్యం. ఇందులో ఫిర్దోసి (సురవరం ఇట్లే రాశారు, జాషువా ఫిరదౌసి అని వాడారు). కవికి, రాజుకు మధ్య జరిగిన కథ అయినా కవిని, రాజును వేదనకు గురిచేసిన ఘట్టం.

ఘజ్నవీ చరిత్ర విషాదాంతం. ఫిర్దోసి కథ విషాదాంతం. సోక్రటీసు, సీజరు, కృష్ణరాయలు పేర్లను సురవరం ప్రస్తావించడం ఆయనకు ప్రపంచ చరిత్ర పట్ల గల సమగ్రమైన అవగాహనకు సాక్ష్యం. పాశ్చాత్యుల నుంచి మన తెలుగు రాజుల వరకు అనే విస్తృతార్థం. కీర్తికారకమైన ఉత్తమ ధర్మాన్ని పాటించటమే పాలకుల లక్ష్యంగా అందించిన ప్రబోధం.

జాషువా ఫిరదౌసి కావ్యం కవిని కథానాయకుడుగా చేసింది. ప్రతాపరెడ్డి గజనీని కథానాయకుడిగా చేశారు. ఇందులో దేశం, మతం, పరస్పర దాడులు, విధ్వంసాలు ఒక భాగం చారిత్రకం కాగా, ఫిర్దోసి కవి సంఘటన చేర్చడం, అది రాజు పరిణామానికి కారణం కావడంగా మలచటం విశేషం.

ఈ కథ ముందు, వెనుకలుగా ఇద్దరు కవులు రాయడం వెనుక కవిజీవితం లోని విషాదమే ప్రధానం. రాజుల ఆస్థానాల్లో కవులు ఏ దేశంలోనైనా గౌరవం పొందుతారు. అవమానాలు ఎదుర్కొంటారు. అందులో ఇది అత్యంత ప్రసిద్ధమైన చారిత్రక ఘట్టం.

సురవరం రాసిన ఈ ఖండిక ఆంధ్ర ప్రాంతపు పత్రికలో అచ్చుకావడం వలన దానిని జాషువా చదివి ఉంటారా? అనేది తెలియదు. ముందు, వెనుకలుగా రాసినా ఎవరి కవితాపాకం వారిదే. ఎవరి రచనా పాటవం వారిదే. అయితే తెలుగునాట జాషువా ఫిరదౌసి ప్రచారం జరిగినంతగా సురవరం వారి ఫిర్దోసి ప్రచారంలోకి రాకపోవడం విచారించదగ్గ విషయం.

జాషువా ఫిరదౌసి కావ్యం కవిని కథానాయకుడుగా చేసింది. ప్రతాపరెడ్డి గజనీని కథానాయకుడిగా చేశారు. ఇందులో దేశం, మతం, పరస్పర దాడులు, విధ్వంసాలు ఒక భాగం చారిత్రకం కాగా, ఫిర్దోసి కవి సంఘటన చేర్చడం, అది రాజు పరిణామానికి కారణం కావడంగా మలచటం విశేషం.



# హానికరమైన అవపాతాలు

మనుషులు, మొక్కలు, జలచరాలు తదితర జీవులతో పాటు నేలలు, కట్టడాలపైనా ఆమ్లవర్షాలు హానికరమైన ప్రభావాన్ని చూపుతున్నాయి. సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్ ఉద్గారాలతో వాతావరణంలోని నీటి బిందువులు కలుషితమై వర్షం, మంచు, పొగమంచు, పొడి ధూళి రూపంలో భూమిపై పడుతోంది. వాతావరణంలోని కాలుష్య కారకాలకు తోడు శిలాజ ఇంధనాల దహనంతో తలెత్తుతున్న ఈ పరిస్థితులకు ప్రభావాలు, పర్యవసానాలు, నియంత్రణ చర్యల గురించి పోటీ పరీక్షార్థులకు పరిజ్ఞానం ఉండాలి. ఆమ్ల వర్షాలు ప్రపంచవ్యాప్తంగా సృష్టించిన అనర్థాలు, పర్యావరణ వ్యవస్థలతో పాటు మనుషుల ఆరోగ్యంపై కలిగిస్తున్న దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించుకోవాలి.

నీటి ద్రావణానికి ఉండే ఆమ్లత్వం లేదా క్షారత్వాన్ని కొలవడానికి పీహెచ్ స్కేలు ఉపయోగిస్తారు. 1909లో సోరెన్‌సన్ అనే డానిష్ శాస్త్రవేత్త ఈ స్కేలును కనిపెట్టారు. ఇందులో '0' (బలమైన ఆమ్లం) నుంచి 14 (బలమైన ఆల్కలీన్) వరకు రీడింగ్ ఉంటుంది. స్కేలులో పాయింట్ 7 తటస్థతను సూచిస్తుంది.

**ఆమ్ల వర్షాలు**

అన్ని రకాల ఆమ్ల అవపాతాలను వివరించడానికి ఉపయోగించే విస్తృత పదం 'ఆమ్ల వర్షం (యాసిడ్ రెయిన్)'..వాతావరణ కాలుష్య కారకాలైన సల్ఫర్, నత్రజని ఆక్సైడ్‌లు సల్ఫ్యూరిక్, నైట్రిక్ ఆమ్లాలుగా మారినప్పుడు అవపాతం మరింత ఆమ్లంగా మారుతుంది. ఆమ్ల నిక్షేపణ, ఆమ్ల వర్షం, ఆమ్ల అవపాతం తదితరాలన్నీ వాయు కాలుష్య రూపాలే. 'యాసిడ్ రెయిన్' అనే పదాన్ని మొదటగా 1870లో రాబర్ట్ అంగస్ స్మిత్ అనే శాస్త్రవేత్త ఇంగ్లండ్‌లోని మాంచెస్టర్ నగరంలో ఉపయోగించారు. ఆమ్లవర్షం సమస్య కొత్తదేమీ కాదు. కానీ సమస్య స్వభావం పట్టణాలు, నగరాలకు విస్తరించడంతో అంతర్జాతీయ సమస్యగా మారింది. స్మిత్ కాలంలో పట్టణాలు, నగరాల్లో ఆమ్లవర్షం కురిసింది. ప్రస్తుతం వాతావరణంలోకి కాలుష్యాన్ని వెదజల్లే పొడవైన చిమ్నీలను ప్రవేశపెట్టడంతో కాలుష్య కారకాలు వేల కిలోమీటర్లు రవాణా అవుతున్నాయి.

**ఆమ్ల కాలుష్య కారకాల మూలాలు:**
వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్ వల్ల అవపాతం సహజంగా ఆమ్ల స్వభావంతో ఉంటుంది. శిలాజ ఇంధనాలను మండించడం వల్ల సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ ఉత్పత్తి అవుతాయి. ఇవి అవపాతం ఆమ్ల గుణాన్ని పెంచుతాయి. సల్ఫర్ డయాక్సైడ్, నత్రజని ఆక్సైడ్‌ల ఉత్పత్తి, అగ్ని పర్వతాలు, మహాసముద్రాలు, జీవక్షయం, అడవుల్లో మంటలు మొదలైనవి ఆమ్ల కాలుష్యానికి సహజ కారణాలు. వాటితోపాటు దహన వనరులు కూడా కారకాలే.ఇటీవలి దశాబ్దాల్లో విద్యుత్తు డిమాండ్, మోటారు వాహనాల సంఖ్య పెరగడంతో ఆమ్లీకరణ కాలుష్య కారకాలు, ఉద్గారాలు విపరీతంగా పెరిగాయి. 1950 తర్వాత వచ్చిన పరిణామాలతో కాలుష్య కారక ఉద్గారాలు ఉత్తరార్ధ గోళంలో, ముఖ్యంగా ఐరోపా, ఉత్తర అమెరికాల్లో కేంద్రీకృతమయ్యాయి. దీంతో ఆ దేశాల్లో అవపాతం ఆమ్ల స్వభావాన్ని సంతరించుకుంది. 1970, 1980లో స్కాండినేవియన్ దేశాలు చెట్లు, మంచినీటిపై ఆమ్ల ప్రభావాలను గుర్తించాయి. దానికి కారణమైన కాలుష్యాల్లో ఎక్కువ భాగం ఇతర దేశాల నుంచి రవాణా అయినవే అని గ్రహించారు. దీంతో ఆమ్ల వర్షం అంతర్జాతీయ ఆందోళనగా మారింది.

**ఆమ్ల వర్షం ప్రభావాలు**

**చేప జాతులకు ముప్పు**

ఆమ్ల వర్షం కారణంగా జర్మనీ, ఇతర ఐరోపా దేశాల్లోని అనేక నీటివనరుల పీహెచ్ విలువ ఐదు కంటే తక్కువగా ఉంటుంది. ఈ ఆమ్ల స్థాయి అనేక చేప జాతులకు ప్రాణాంతకం. ఆమ్ల నీరు మట్టి నుంచి అల్యూమినియాన్ని విడుదల చేస్తుంది. ఇది ప్రవాహాల్లో కలిసి నీటి వనరుల్లోకి చేరుతుంది. ఆల్కలీన్ లేదా న్యూట్రల్ సరస్సుల్లో రాళ్లు, మట్టి, సెడిమెంట్లలో అల్యూమినియం సాంద్రత తక్కువగా ఉంటుంది. పీహెచ్ తగ్గినప్పుడు గతంలో కరగని అల్యూమినియం నీటి ద్రావణంలోకి వెళుతుంది. దాంతో చేపలకు ఆక్సిజన్ సరఫరా తగ్గిపోతుంది.

**భౌగోళిక పర్యావరణ వ్యవస్థపై ప్రభావం**


1) కిరణజన్య సంయోగక్రియ, పెరుగుదల రేటు తగ్గుతుంది.
2) కరవు, వ్యాధులకు సున్నితంగా మారుతుంది.
3) బీన్స్, ముల్లంగి, పాలకూర లాంటి వివిధ రకాల పంటల్లో ఎదుగుదల మందగిస్తుంది.
4) నైట్రోజన్



ఫిక్సింగ్ బ్యాక్టీరియా కార్యకలాపాలు తీవ్రంగా ప్రభావితమవుతాయి. ఇది చివరికి నైట్రోజన్ వలయానికి ఆటంకం కలిగిస్తుంది.
5) స్ప్రూస్, పైన్ బూడిద, బిర్చ్ మొదలైన చెట్లు ఆమ్ల నిక్షేపణకు ఎక్కువగా గురవుతాయి.

**సరస్సు పర్యావరణ వ్యవస్థపై ప్రభావం**

అమెరికా, కెనడా, నార్వే తదితర దేశాల్లో వేలాది సరస్సులు ఆమ్లత్వం వల్ల నిరుపయోగంగా మారాయి. ఇందులో ఫైటోప్లాంక్టన్ తక్కువ స్థాయిలో ఉంటుంది. పెంకులున్న నత్తలు, క్లామ్స్, ఇతర జంతువులు ఆమ్ల నీటిలో సులభంగా కరిగిపోతాయి. వీటితో పాటు చేపలూ మరణిస్తాయి. డ్రాగన్ ఫ్లై లార్వా, వాటర్ బోట్ మ్యాన్ లాంటి కొన్ని కీటకాలు ఆమ్ల సరస్సుల్లో ఆహార గొలుసు పైభాగంలో ఉన్న చేపల స్థానాన్ని భర్తీ చేస్తాయి. నీటి మొక్కలు చనిపోతాయి. సరస్సు నాచుతో నిండిపోయి, ఇతర సూక్ష్మజీవులూ నశిస్తాయి.




**నిర్మాణ సామగ్రి నష్టం**

ఆమ్ల వర్షంతో రంగులు, స్టీల్, ప్లాస్టిక్ తదితర భవన నిర్మాణ సామగ్రితో పాటు పాలరాయి, సున్నపురాయి మొదలైన వాటికి నష్టం జరుగుతుంది. వాతావరణంలో పెరిగిన ఆమ్లత వల్లే తాజ్‌మహల్ సహజ సౌందర్యం మసకబారుతోంది. దీనికి 40 కిలోమీటర్ల దూరంలో చమురుశుద్ధి కర్మాగారం ఏర్పాటు చేయడమే ఇందుకు కారణం.

**మానవాళికి రోగాలు**

వాతావరణ ఆమ్లత్వం దీర్ఘకాలిక శ్వాసకోశ సమస్యలను కలిగిస్తుంది. రాగి, కాడ్మియం, జింక్, పాదరసం తదితర భార లోహాలు ఆమ్ల వర్షం ద్వారా నేల, శిలల నుంచి విడుదలవుతాయి. ఇవి ఆహార గొలుసులోని మొక్కలు, జంతువుల ద్వారా లేదా తాగునీటి రూపంలో మనుషుల శరీరంలోకి చేరతాయి. వాహనాల్లో ఇంధనం మండినప్పుడు వాయు కాలుష్య కారకాలు ఉత్పత్తి అవుతాయి. యూఎస్, జపాన్ 1970ల్లో మోటారు వాహనాల ఉద్గారాలను నియంత్రించడానికి కఠినమైన ప్రమాణాలను ప్రవేశపెట్టాయి.వాహన ఉద్గారాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా మనుషుల ఆరోగ్యానికి ప్రమాదకరం. వాటి ప్రభావంతో రక్తానికి ఆక్సిజన్ మోసే సామర్థ్యం క్షీణించడంతోపాటు, శ్వాస సమస్యలు ఏర్పడతాయి. ఉత్ప్రేరక కన్వర్టర్ల వాడకంతో వాహనాల ఉద్గారాలను తగ్గించవచ్చు.

**పరిష్కార మార్గాలు**

**పారిశ్రామిక ఉద్గారాల నియంత్రణ:** అనేక పారిశ్రామిక వనరుల్లో దహన ప్రక్రియల కారణంగా సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్‌ల ఆమ్ల ఉద్గారాలు ఉత్పన్నమవుతాయి. వాటిని తగ్గించడానికి పలు సాంకేతికతలు అందుబాటులో ఉన్నాయి. వాటిని దహనానికి ముందు, దహన సమయంలో లేదా తర్వాత ఉపయోగించవచ్చు.

**ప్రత్యామ్నాయ ఇంధనాలు:** కొన్ని ఇంధనాలు సహజంగానే ఆమ్ల ఉద్గారాల పరంగా తక్కువ కాలుష్యాన్ని ఉత్పత్తి చేస్తాయి. కాల్చే బొగ్గులో ఉన్న సల్ఫర్ పరిమాణం ఆధారంగా కాలుష్యం పెరుగుతుంది. థర్మల్ కేంద్రాల్లో తక్కువ సల్ఫర్ ఉండే శిలాజ ఇంధనాల వినియోగాన్ని ప్రోత్సహించడం, జల, పవన విద్యుత్తు, అలల విద్యుత్తు లాంటి ప్రత్యామ్నాయ ఇంధన వనరులను ఉపయోగించుకోవడం మొదలైన చర్యలు కాలుష్యాన్ని తగ్గిస్తాయి. డీ-సల్ఫరైజేషన్ ప్రక్రియ వినియోగం, ఇంజిన్లలో మార్పులు తదితర పద్ధతులు కూడా మేలు చేస్తాయి.

ఆమ్ల జలాల్లో హేచరీ చేపలు: ఆమ్లీకరించిన సరస్సుల్లో పర్యావరణ సమతౌల్యత నిర్వహణకు ఈ విధానాన్ని చేపడతారు. చేపల సంఖ్య మరింత క్షీణించకుండా ఈ పద్ధతి ఉపయోగపడుతుంది. భూమి క్షీణతతో భారత వ్యవసాయ ఉత్పత్తిలో 11%-26% వరకు నష్టపోతుండగా, ఆమ్ల వర్షాలు మరింత పెంచుతున్నాయి.

## బిజినెస్

### ఖర్చులు తగ్గించుకోండి.. బ్యాంకులు, బీమా సంస్థలకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సూచన




**న్యూఢిల్లీ :** పొదుపు చర్యల్లో భాగంగా విదేశీ పర్యటనలను రద్దు చేసుకోవడంతోపాటు విద్యుత్ వాహనాలను వినియోగించుకోవాలని ప్రభుత్వరంగ బ్యాంకులు, బీమా, ఆర్థిక సేవల సంస్థ ప్రతినిధులకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సూచించింది. ప్రధాని మోదీ సూచనలకు అనుగుణంగా పొదుపు చర్యలకు శ్రీకారం చుట్టాలని, ముఖ్యంగా విదేశీ పర్యటనలను రద్దు చేసుకోవడంతోపాటు దేశీయంగా తమ ప్రయాణాల్లో విద్యుత్ వాహనాలకు మొగ్గుచూపాలని జారీ చేసిన సర్క్యూలర్‌లో సూచించింది. ప్రభుత్వరంగ బ్యాంకుల అధిపతులతోపాటు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, ప్రభుత్వ బీమా సంస్థలు, ఆర్థికసేవల ఇనిస్టిట్యూషన్లు తమ ఖర్చులను నియంత్రించుకోవడంతోపాటు ఈవీల వాడకాన్ని వెంటనే అమలులోకి తీసుకురావాలని ఆదేశించింది. విదేశాలకు వెళ్లాలనుకునే చైర్‌పర్సన్లు, ఎండీ, సీఈవో, డైరెక్టర్లు తమ పర్యటనలు వాయిదావేసుకొని, కేవలం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అటెండ్ కావాలని సూచించింది. అలాగే ప్రస్తుతం వినియోగిస్తున్న పెట్రోల్, డీజిల్ వాహనాల స్థానంలో ఈవీలకు ప్రాధాన్యతనివ్వాలని పేర్కొంది.

### రెండింతలైన క్రెడిట్ కార్డు లావాదేవీలు




**ముంబై :** దేశవ్యాప్తంగా క్రెడిట్ కార్డు ద్వారా జరిపే లావాదేవీలు రికార్డు స్థాయిలో దూసుకుపోతున్నాయి. 2021 నుంచి 2025 మధ్యకాలంలో క్రెడిట్ కార్డు లావాదేవీలు 2.6 రెట్లు పెరిగాయని రిజర్వు బ్యాంక్ తాజాగా వెల్లడించింది. ప్రైవేట్ రంగ బ్యాంకుల క్రెడిట్ కార్డుల మార్కెట్ వాటా మరింత పెరిగినట్టు తెలిపింది. 2021లో 216 కోట్ల క్రెడిట్ కార్డుల లావాదేవీలు జరుగగా..2025 నాటికి ఇవి 570 కోట్లకు చేరుకున్నాయి. విలువపరంగా చూస్తే రూ.8.9 లక్షల కోట్ల నుంచి రూ.23.2 లక్షల కోట్లకు చేరాయి. అంటే సగటున ఏడాదికి 27 శాతం చొప్పున ఎగబాకాయని పేమెంట్ సిస్టమ్ నివేదికలో వెల్లడించింది. అలాగే డెబిట్ కార్డు లావాదేవీలు మాత్రం 408.7 కోట్ల నుంచి సగానికి సగం 133.6 కోట్లకు పడిపోయాయి. వీటి విలువపరంగా చూస్తే కూడా 2021లో రూ.7.4 లక్షల కోట్ల స్థాయిలో ఉండగా, అదే 2025 నాటికి రూ.4.5 లక్షలకు తగ్గాయని తెలిపింది. 2021లో 67.7 శాతంగా ఉన్న ప్రైవేట్ రంగ బ్యాంకుల క్రెడిట్ కార్డుల వినిమయం 2025 చివరినాటికి 71.1 శాతానికి పెరిగింది. ఇదే సమయంలో ప్రభుత్వరంగ బ్యాంకుల క్రెడిట్ కార్డుల వినిమయం 23.5 శాతం నుంచి 23.9 శాతానికి మాత్రమే పెరిగింది.

# వెండి ధరల దారెటు!..

## ప్రభుత్వ ఆంక్షల ప్రభావం ఎంత?




**న్యూఢిల్లీ :** దేశంలోకి వెండి ఏ రూపంలో వచ్చినా ఆంక్షలు వర్తిస్తాయని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. యుద్ధం నేపథ్యంలో పెరుగుతున్న ముడి చమురు ధరలు, తరుగుతున్న ఫారెక్స్ రిజర్వులు, రూపాయి మారకం విలువ పతనం దృష్ట్యానే దిగుమతులపై ఈ ఆంక్షలు వచ్చిపడ్డాయి.

**ధరలు పైపైకి..**

సర్కార్ ఆంక్షలతో దేశంలోకి వెండి దిగుమతులు తగ్గిపోతాయి. దీనివల్ల డిమాండ్‌కు తగ్గ సరఫరా లేక మార్కెట్‌లో ధరలు పెరుగడం ఖాయమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇక దేశీయంగా వాడుతున్న వెండిలో 80 శాతానికిపైగా దిగుమతి అవుతున్నదే. ఈ క్రమంలో అంతర్జాతీయ మార్కెట్‌లోని ధరల ప్రభావం కూడా రేట్లపై ఉంటుందని చెప్తున్నారు. దేశ, విదేశీ పరిస్థితుల ప్రభావం వల్ల సమీప భవిష్యత్తులో వెండి ప్రియమేనన్న అంచనాలు గట్టిగానే వినిపిస్తున్నాయి.

**ఇదీ సంగతి..**

వెండి దిగుమతులపై ఆంక్షల అర్థం.. భారత్‌లోకి వెండిని పూర్తిగా రాకుండా అడ్డుకుంటారని కాదని వీపీ రిసెర్చ్ అనలిస్ట్ జతిన్ త్రివేదీ అన్నారు. బులియన్ ఎక్స్ఛేంజ్ ద్వారా ఆర్బీఐ ఆమోదిత బ్యాంకులు, డీజీఎఫ్‌టీ అనుమతి పొందిన సంస్థలు, జ్యుయెల్లర్స్ ద్వారా వస్తుందని చెప్తున్నారు. అయితే డిమాండ్‌ను అందుకోవడం కష్టం కాబట్టి దేశీయ మార్కెట్‌లో ధరలు పెరుగడం ఖాయమన్న అభిప్రాయాన్నే వ్యక్తం చేయడం గమనార్హం. ఇక సమీప కాలానికి కిలో వెండి ధర పెరిగితే రూ.3–3.50 లక్షలుగా, తగ్గితే రూ.2.65–2.60 లక్షలుగా ఉండవచ్చని ఎన్రిచ్ మనీ సీఈవో పొన్ముడి అన్నారు. అయితే ధరలు పతనమైతే రూ.2.50 లక్షల వద్ద బలమైన మద్దతు లభించే వీలుందని పేర్కొన్నారు. కాగా, న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో కిలో వెండి రూ.1,000 పెరిగి రూ.2.76 లక్షలకు చేరుకున్నది.

## అమ్మకానికి 28 హైవేలు!.. రూ 35,000 కోట్ల ఆస్తుల నగదీకరణకు మోదీ సర్కార్ ప్లాన్



**న్యూఢిల్లీ :** నిధుల సమీకరణ కోసం ఓవైపు ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాలను ఉపసంహరించుకుంటున్న మోదీ సర్కార్.. మరోవైపు జాతీయ రహదారుల ఆస్తులనూ వదలడం లేదు. ఈ ఆర్థిక సంవత్సరం (2026–27)లో 28 జాతీయ రహదారులను అమ్మేయాలని చూస్తున్నది మరి. 1,800 కిలోమీటర్లకుపైగా పొడవున్న ఈ నేషనల్ హైవేల ఆస్తుల నగదీకరణతో దాదాపు రూ.35,000 కోట్లను పొందాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నట్టు సంబంధిత ప్రభుత్వ వర్గాల సమాచారం. ఇప్పటికే నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) అమ్మదగిన జాతీయ రహదారులను గుర్తించినట్టూ తెలుస్తున్నది.

**హర్యానా, యూపీల్లో..**

విక్రయించాలనుకుంటున్న హైవేలలో ఎక్కువ భాగం హర్యానాలో ఉండగా, ఉత్తరప్రదేశ్ రెండో స్థానంలో ఉన్నట్టు ఓ ప్రభుత్వ అధికారి చెప్తున్నారు. కాగా, ప్రభుత్వ, ప్రైవేట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్టు (ఇన్విట్స్)తోపాటు టోల్–ఆపరేట్–ట్రాన్స్‌ఫర్ (టీవోటీ) పద్ధతుల ద్వారా నగదీకరణకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. వాడుకలో ఉన్న రోడ్ల ద్వారానే కొత్త రహదారుల నిర్మాణానికి కాసులు రాబట్టాలన్నదే ఈ మొత్తం వ్యవహారం వెనుక ఉద్దేశమని అంటున్నారంతా.

**రూ.29,000 కోట్లు**

ఈ ఏడాది మార్చి 31తో ముగిసిన గత ఆర్థిక సంవత్సరం (2025–26)లో హైవేల నగదీకరణతో ఖజానాకు రూ.29,000 కోట్లు వచ్చాయి. ఈ సంవత్సరం ఆరంభంలోనే తొలి ప్రభుత్వ ఇన్విట్ ద్వారా రూ.9,000 కోట్లకుపైగా నిధులను సమీకరించారు. 4 రాష్ట్రాల్లో 260కిపైగా కిలోమీటర్ల మేర ఉన్న 5 హైవేలను అమ్మేశారు. ఈ ఉత్సాహంతోనే మరిన్ని హైవేలను అమ్మకానికి తెస్తున్నారు. ఇందులో భాగంగానే ఈ ఆర్థిక సంవత్సరం రూ.35,000 కోట్ల టార్గెట్‌ను కేంద్ర ప్రభుత్వం ఫిక్స్ చేసింది. అంతేగాక 2025–26 నుంచి 2029–30 మధ్య జాతీయ రహదారుల ఆస్తుల నగదీకరణతో రూ.4.42 లక్షల కోట్ల నిధులను సమీకరించాలన్న లక్ష్యాన్ని పెట్టుకోవడం గమనార్హం.

**త్వరలో జీపీఎస్ టోలింగ్**

త్వరలో జీపీఎస్ ఆధారిత టోలింగ్ వ్యవస్థ రానున్నది. ఈ సిస్టమ్‌లో వాహనాలకుండే నెంబర్ ప్లేట్ గుర్తింపు సాంకేతి కతను వినియోగించి, ఎంత దూరం ప్రయాణించారన్న కచ్చితమైన సమాచారంతో చార్జీలను వసూలు చేయనున్నారు. దీంతో ఇప్పుడు జాతీయ రహదారులపై ఉన్న టోల్‌ప్లాజాలు మున్ముందు కనుమరుగవనున్నాయి. అంతేగాక వాహనాల రద్దీ కారణంగా టోల్‌గేట్ల వద్ద ఆగాల్సిన పరిస్థితి కూడా ఉండదంటున్నారు. వాహనదారులపై టోల్ చార్జీల భారం కూడా తగ్గుతుందని చెప్తున్నారు. ఈ ఏడాది ఆఖరుకల్లా దేశవ్యాప్తంగా ఈ జీపీఎస్ టోలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తేవాలని కేంద్రం చూస్తున్నది.

## స్పోర్ట్స్

# చెన్నైకి చెక్.. ప్లేఆఫ్స్‌కు రైజర్స్

**5 వికెట్ల తేడాతో గెలిచిన హైదరాబాద్**

**రాణించిన ఇషాన్, క్లాసెన్, కమిన్స్**




**చెన్నై:** విజిల్స్ మోత మోగుతూ.. పసుపు సముద్రాన్ని తలపించిన చెపాక్ స్టేడియంలో ఆతిథ్య చెన్నై సూపర్ కింగ్స్‌కు చెక్ పెట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లింది. బంతితో కెప్టెన్ కమిన్స్ (3/28), బ్యాటుతో ఇషాన్ కిషన్ (47 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లతో 70) చెలరేగడంతో సోమవారం జరిగిన మ్యాచ్‌లో రైజర్స్ 5 వికెట్ల తేడాతో సీఎస్కేను ఓడించింది. 8 విజయాలు 16 పాయింట్లతో ప్లేఆఫ్స్ బెర్తు సొంతం చేసుకున్న ఆరెంజ్ ఆర్మీ..తనతో పాటు గుజరాత్ టైటాన్స్ బెర్తు కూడా ఖాయం చేసింది. ఏడో ఓటమితో చెన్నై దాదాపు ఎలిమినేట్ అయింది.

సీఎస్కే ఇచ్చిన 181 పరుగుల లక్ష్యాన్ని హైదరాబాద్ 19 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. హెన్రిచ్ క్లాసెన్ (26 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లతో 47) కూడా రాణించాడు. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన సీఎస్కే నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. డెవాల్డ్ బ్రెవిస్ (27 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్లతో 44), కార్తీక్ శర్మ (19 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 32) రాణించారు. కమిన్స్ మూడు, సాకిబ్ హుస్సేన్ (2/34) రెండు వికెట్లు తీశారు. ఇషాన్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు సొంతం చేసుకున్నాడు.

**కమిన్స్ దెబ్బ.. ఆదుకున్న బ్రెవిస్**

సన్‌రైజర్స్ కెప్టెన్ కమిన్స్ అద్భుతమైన పేస్, లెంగ్త్‌తో కీలక సమయాల్లో వికెట్లు తీసినా.. బ్యాటర్ల సమష్టి కృషితో సీఎస్కే మంచి స్కోరే చేసింది. ఓపెనర్ సంజూ శాంసన్ (27) చెన్నైకి మెరుపు లాంటి ఆరంభాన్ని ఇచ్చాడు. నితీశ్‌రెడ్డి వేసిన తొలి ఓవర్లోనే సిక్స్, రెండు ఫోర్లు, ఆపై ప్రఫుల్ హింగే బౌలింగ్‌లో హ్యాట్రిక్ ఫోర్లతో చెపాక్ స్టేడియాన్ని హోరెత్తించాడు. అయితే, మూడో ఓవర్లోనే రంగంలోకి దిగిన కమిన్స్.. బుల్లెట్ లాంటి బంతితో శాంసన్‌ను ఔట్ చేసి రైజర్స్‌కు తొలి బ్రేక్ ఇచ్చాడు. యంగ్ బ్యాటర్ ఉర్విల్ పటేల్ (13) కమిన్స్ బౌలింగ్‌లోనే వరుసగా రెండు సిక్సర్లు బాదినప్పటికీ, సాకిబ్ వేసిన స్లో బాల్‌కు క్లీన్ బౌల్డ్ అయ్యాడు. కెప్టెన్ గైక్వాడ్ (21 బంతుల్లో 15) ఒక్క బౌండరీ కొట్టకపోయినా.. కార్తీక్ శర్మ ధాటిగా బ్యాటింగ్ చేశాడు. హింగే బౌలింగ్‌లో 4,6, కొట్టిన అతను గైక్వాడ్‌తో మూడో వికెట్‌కు 42 పరుగులు జోడించి ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. కానీ, పదో ఓవర్లో మళ్లీ బౌలింగ్‌కు వచ్చిన కమిన్స్ ఈ కుర్రాడిని పెవిలియన్‌కు పంపాడు. ఆ వెంటనే గైక్వాడ్‌ను కూడా ఓ పవర్‌ఫుల్ బౌన్సర్‌తో ఔట్ చేయడంతో 100/4తో చెన్నై ఇబ్బందుల్లో పడింది. ఈ దశలో శివమ్ దూబే (26)తో కలిసి బ్రెవిస్ జట్టును ముందుకు తీసుకెళ్లే బాధ్యత తీసుకున్నాడు. నితీశ్‌ను టార్గెట్ చేసి 4, 4, 6 కొట్టిన అతను కమిన్స్ బౌలింగ్‌లో 6,4తో అలరించాడు. ఈషాన్ వేసిన 18వ ఓవర్లో మరో సిక్స్ కొట్టిన అతను వెంటనే క్లీన్‌బౌల్డ్ అవ్వడంతో ఐదో వికెట్‌కు 59 పరుగులు భాగస్వామ్యం ముగిసింది. చివరి రెండు ఓవర్లలో దూబే, ప్రశాంత్ వీర్ (11)ను కట్టడి చేసిన రైజర్స్ బౌలర్లు చెన్నై భారీ స్కోరును అడ్డుకున్నారు.

**గెలిపించిన ఇషాన్**

లక్ష్య ఛేదనను సన్‌రైజర్స్ నింపాదిగా ఆరంభించినా తర్వాత దూకుడు చూపెట్టింది. ఓపెనర్ ట్రావిస్ హెడ్ (6) మూడో ఓవర్లో ముకేశ్ చౌదరికి రిటర్న్ క్యాచ్ ఇచ్చి నిరాశపరచగా.. తొలి ఓవర్లో రెండు ఫోర్లు కొట్టిన మరో ఓపెనర్ అభిషేక్ శర్మ (26) తనదైన స్టయిల్లో ఆడలేకపోయాడు. దాంతో వన్‌డౌన్ బ్యాటర్ ఇషాన్ కిషన్ బాధ్యత తీసుకున్నాడు. స్పెన్సర్ జాన్సన్ వేసిన నాలుగో ఓవర్లో మూడు ఫోర్లతో టచ్‌లోకి వచ్చిన అతను అన్షుల్ బౌలింగ్‌లో భారీ సిక్స్‌తో పవర్‌ప్లేను 45/1తో ముగించాడు. స్పిన్నర్ నూర్ బౌలింగ్‌లో సిక్స్‌తో వేగం పెంచే ప్రయత్నం చేసిన అభి.. మరో స్పిన్నర్ అకీల్ హుస్సేన్‌కు వికెట్‌కు ఇచ్చుకున్నాడు. దాంతో రైజర్స్ 56/2తో ఇబ్బందుల్లో పడేలా కనిపించింది. అయితే, అప్పటికే క్రీజులో కుదురుకున్న ఇషాన్‌కు తోడైన క్లాసెన్ తనదైన శైలిలో విజృంభించాడు. స్పిన్నర్లు అకీల్, నూర్‌ను టార్గెట్ చేసి రెండేసి ఫోర్లు, సిక్సర్లతో ఎదురుదాడికి దిగాడు. అటువైపు ఇషాన్ కూడా క్రమం తప్పకుండా బౌండరీలు కొట్టడంతో మ్యాచ్ రైజర్స్ వైపు మొగ్గింది. అర్ధ శతకం ముంగిట నూర్ వేసిన 15వ ఓవర్లో శాంసన్ మెరుపు స్టంపింగ్‌కు క్లాసెన్ పెవిలియన్ చేరడంతో మూడో వికెట్‌కు 75 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. దాంతో సీఎస్కే మళ్లీ రేసులోకి వచ్చేలా కనిపించింది. కానీ, కిషన్ అస్సలు తగ్గలేదు. 37 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకున్న అతను.. నితీశ్ రెడ్డి (11) తోడుగా లక్ష్యాన్ని కరిగించాడు. 18 బంతుల్లో రైజర్స్‌కు 28 పరుగులు అవసరమైన దశలో 18 ఓవర్లో నితీశ్‌ను ఔట్ చేసిన ముకేశ్ చెన్నై శిబిరంలో ఆశలు రేపాడు. కానీ, ఆ జట్టుకు ఎలాంటి చాన్స్ ఇవ్వని ఇషాన్ అదే ఓవర్లో 4,6తో రైజర్స్ విజయం ఖాయం చేశాడు. ఆపై కాంబోజ్ బౌలింగ్‌లో ఇషాన్ ఔటైనా సలీల్ (10 నాటౌట్), స్మరన్ (5 నాటౌట్) లాంఛనం పూర్తి చేశారు.

8 ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ ప్లేఆఫ్స్ చేరడం ఇది ఎనిమిదోసారి

1 ఒక ఐపీఎల్ సీజన్‌లో సన్‌రైజర్స్ తొలిసారి సీఎస్కేతో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ గెలిచింది.

**సంక్షిప్త స్కోర్లు**

చెన్నై: 20 ఓవర్లలో 180/ 7 ( బ్రెవిస్ 44, కార్తీక్ శర్మ 32, కమిన్స్ 3/28, సాకిబ్ హుస్సేన్ (2/34);

సన్‌రైజర్స్ : 19 ఓవర్లలో 181/5 (ఇషాన్ 70, క్లాసెన్ 47, ముకేశ్ 2/36)

### శౌర్యరామ్, ఈషాన్‌కు స్వర్ణాలు



హైదరాబాద్ ఆట ప్రతినిధి: హైదరాబాద్ పోలో అండ్ రైడింగ్ క్లబ్ (హెచ్‌పీఆర్‌సీ) నిర్వహించిన ఈక్వెస్ట్రియన్ చాలెంజ్ 2026 టోర్నమెంట్ జంపింగ్ ఈవెంట్లలో శౌర్యరామ్ వర్మ, ఈషాన్ భరద్వాజ్ స్వర్ణ పతకాలు సొంతం చేసుకున్నారు. గండిపేటలోని హెచ్‌పీఆర్‌సీలో జరిగిన అండర్14 విభాగంలో ఆర్చి హార్స్ రైడింగ్ అకాడమీకి చెందిన శౌర్యరామ్, ధన్వి (ఫ్లయింగ్ సీ స్టాలియన్) తొలి రెండు స్థానాల్లో నిలిచారు. ఓపెన్ కేటగిరీలో ఆర్చి హార్స్ రైడర్లు ఈషాన్ స్వర్ణం, ఎ. చంద్రశేఖర్ రజతం గెలిచారు. అండర్ 12 జంపింగ్ 40 సెంటీమీటర్ల పోటీలో ఫైజాన్ ఖాన్ (స్టాలియన్ అకాడమీ), తేజ డియోర్ (బిలియనీర్ క్లబ్) టాప్–2లో నిలిచారు. హెచ్‌పీఆర్‌సీ ప్రెసిడెంట్ చైతన్య ఆర్. కుమార్, వైస్ ప్రెసిడెంట్ విజేందర్ సింగ్, సెక్రటరీ రియాజ్ అహ్మద్ విజేతలకు పతకాలు అందజేశారు.

### ముష్ఫికర్ రికార్డు శతకం.. పాక్ లక్ష్యం 437




**సిల్హెట్:** పాకిస్థాన్‌తో రెండో టెస్టులో బంగ్లాదేశ్ పట్టుబిగించింది. వెటరన్ బ్యాటర్ ముష్ఫికర్ రహీమ్ (137) బంగ్లా తరఫున అత్యధికంగా 14వ శతకంతో విజృంభించడంతోపాక్ ముందు 437 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. ఓవర్‌నైట్ స్కోరు 110/3తో మూడో రోజు సోమవారం ఆట కొనసాగించిన బంగ్లా రెండో ఇన్నింగ్స్‌లో 390 పరుగుల వద్ద ఆలౌటైంది. ఓవర్‌నైట్ బ్యాటర్ కెప్టెన్ నజ్ముల్ శాంటో(15) నిరాశపర్చగా..ముష్ఫికర్ పాక్ బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ కీలక ఇన్నింగ్స్‌తో కదంతొక్కాడు. లిటన్‌దాస్(69)తో కలిసి ఐదో వికెట్‌కు 123 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. పాక్ బౌలర్లలో ఖుర్రామ్ షెహజాద్(4/86), సాజిద్‌ఖాన్(3/126) రాణించారు. భారీ లక్ష్య ఛేదనలో మూడో రోజు చివరకు 2 ఓవర్లలో పాక్ పరుగుల ఖాతా తెరవలేదు

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967